# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

## నారాయణపూర్ రిజర్వాయర్ కు మహర్దశ

రిజర్వాయర్ అభివృద్ధికి రూ. 20 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం

నారాయణపూర్ రిజర్వాయార్ కు 20 కోట్లు నిర్వాసితుల పరిహారం కోసం రూ. 23.50 కోట్లు ప్రభుత్వం మంజూరు

---చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

నీలగిరి వార్త:



శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో భాగంగా ఉన్న కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ కు మహర్దశ పట్టింది. ఇక్కడి నిర్వాసితులకు పరిహారం చెల్లించడంతోపాటు, రిజర్వాయర్, గ్రావిటీ కాలువల పూర్తి కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నారాయణపూర్ రిజర్వాయర్ అభివృద్ధికి రూ. 20 కోట్లు మంజూరు చేయించారు. ఇందులో భాగంగా కట్ట మరమత్తు, గ్రావిటీ కాలువల పూర్తి, బండ్ పటిష్టం చేయడం వంటి పనులను చేయనున్నారు. నిధులు మంజూరు కావడంతో రిజర్వాయర్ పనులు వేగవంతం కానున్నాయి. ప్రాజెక్టు పూర్తయితే చొప్పదండి నియోజకవర్గంతో పాటు, ప్రక్క నియోజకవర్గంలో ప్రత్యక్షంగా సుమారు 49,500 ఎకరాలకు సాగునీరు అందనుంది. అలాగే రిజర్వాయర్లో బ్యాలెన్సింగ్ నీటి ద్వారా భూగర్భ జలాలు పెరిగి మరో లక్ష ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంది. అంతేకాకుండా కట్టకింద ముంపునకు గురవుతున్న ఇండ్లకు, భూములకు పరిహారం అందజేయడానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇప్పటికే రూ. 23.50 కోట్లు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం లోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నారాయణపూర్ నిర్వాసితులకు పరిహారం అందించడానికి రూ. 23.50 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. కట్ట అభివృద్ధి, బండుపటిష్టం, గ్రావిటీ కాల్వల పూర్తి చేయడానికి మరో రూ. 20 కోట్లు మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. నారాయణపూర్ రిజర్వాయర్ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదివాసీ హక్కుల పరిరక్షణకు ఐక్య ఉద్యమం

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మాజీ జెడ్పీటీసీ పాల్వంచ. దుర్గ పిలుపు

నీలగిరి వార్త:

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీల హక్కులు, అస్తిత్వం, ఆత్మగౌరవం, జీవనాధారాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉద్యమించాలని మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ పిలుపునిచ్చారు. శనివారం ఆమె మాట్లాడుతుతూ, ఆదివాసీ సమాజం దేశ సంస్కృతి, ప్రకృతి పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని ఆమె పేర్కొన్నారు.తరతరాలుగా అడవులు, భూములను ఆధారంగా చేసుకుని జీవిస్తున్న ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను సంపూర్ణంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ముఖ్యంగా ఆదివాసీ భూముల పరిరక్షణ, అటవీ హక్కుల చట్టం అమలు, పోడు భూముల సమస్యల పరిష్కారం, గ్రామసభల హక్కుల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ఆదివాసీ ప్రాంతాల్లో విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, విద్యుత్, ఉపాధి వంటి మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచాలని పాల్వంచ దుర్గ అన్నారు. ఆదివాసీ యువతకు ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, భాష, కళలు, ఆచారాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అభివృద్ధి పేరుతో ఆదివాసీల జీవనాధారాలకు, అస్తిత్వానికి నష్టం కలిగించే చర్యలు చేపట్టకుండా వారి అభిప్రాయాలను గౌరవించాలని కోరారు."జల్--జంగల్--జమీన్‌పై ఆదివాసీల హక్కులను కాపాడటమే నిజమైన అభివృద్ధి" అని ఆమె పేర్కొన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో ఐక్యంగా ముందుకు సాగాలని, హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేయాలని మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ పిలుపునిచ్చారు.



## హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సర్పంచ్ భర్తను పరామర్శించిన చోప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి ని.వ గంగాధర మండలం ఆగష్టు 8,ప్రజా క్రాంతి

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నారాయణపూర్ గ్రామ సర్పంచ్ దీకోండ బాబాలక్ష్మి భర్త మధు అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్ లోని వన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారని తెలుసుకున్న చోప్పదండి నియోజకవర్గం మాజి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హాస్పిటల్ కు వెళ్లి మధను శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మధు ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న చోప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్ మెరుగైన వైద్యం అందించాలని డా" మహేశ్వర్ రెడ్డికి సూచించారు. అలాగే కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పి, మధు త్వరగా కోలుకోని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షించారు.మాజి ఎమ్మెల్యే వెంట పలువురు బీ ఆర్ ఎస్ నాయకులు ఉన్నారు.



## ఆషాడ మాసం సందర్భంగా...

### గోరింటాకు చరిత్ర తెలుసుకుందాం ..!!!

నీలగిరి వార్త:

అసలు పేరు గౌరింటాకు...గౌరి ఇంటి ఆకు...గౌరీదేవి బాల్యంలో చెలులతో వనంలో ఆటలాడే సమయాన రజస్వల ఔతుంది. ఆ రక్తపు చుక్క నేలతాకినం తనే ఓ మొక్క పుడుతుంది.ఈవింతను చెలులు పర్వతరాజుకు చెప్పగా సతీసమేతంగా చూసేందుకు వస్తాడు. అంతలోనే ఆ చెట్టు పెద్దదై నేను సాక్షాతు పార్వతీ రుధిరాంశతో జన్మించాను, నావలన లోకానికి ఏ ఉపయోగం కలదూ అని అడుగుతుం ది. అపుడు పార్వతి(గౌరి) చిన్నతనపు చపలతతో ఆచెట్టు ఆకు కోస్తుంది. ఆమె వేళ్లు ఎఱ్రబారిపోతాయి.అయ్యో బిడ్డచేయి కందిపోయినది అనుకునే లోపుగానే పార్వతి నాకు ఏ విధమైనబా ధా కలుగలేదు పైగా చాలా అలంకార ంగా అనిపిస్తోంది అంటుంది .పర్వతరాజు ఇకపై స్త్రీ సౌభాగ్యం చిహ్నంగా ఈ గౌరింటాకు మానవలోకంలో ప్రసిద్ధమవుతుంది. రజస్వల సమయాన ఉద్భవించిన ఈచెట్టు,స్త్రీల గర్భాశయ దోషాలు తొలగిస్తుంది. అతి ఉష్ణం తొలగించి స్త్రీల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. తనవర్ణం వలన చేతులకు, కాళ్లకూ అందాన్నిచ్చే అలంకార వస్తువుగా వాడబడుతుంది.అదే ఈచెట్టుజన్మకు సార్థకత అని పలుకగా గౌరితో సహా అందరూ ఆ చెట్టు ఆకుల పసరుతో చేతులు కాళ్లూ అందంగా తీర్చుకుంటు ఉంటారు.ఆ సమయంలో కుంకుమకు సందేహం కలుగుతుంది. నుదుటన కూడా ఈ ఆకు వలన బొట్టు దిద్దుకుం టారేమో!!నా ప్రాధాన్యత తగ్గిపోతుందే మోనని గౌరితో ఆసందేహం చెప్పగా.... నుదుటన పండదు అంటుంది. కావాలంటే చూడండీ గోరింటాకు నుదుటన పండదు.ఇక శాస్త్రపరంగా గర్భాశయదోషాలు తీసేస్తుంది.అరచేతి మధ్యలో స్త్రీ గర్భాశయానికి రక్తం చేరవేసే ప్రధాన నాడులుంటా యి.వాటిలోని అతి ఉష్ణాన్ని లాగేసి ప్రశాంత పరుస్తుంది గోరింటాకు.ప్రసవం కాగానే గోరింటాకు ముద్దగా నూరి ఆ బాలింతచేత మింగిస్తే ప్రసవంవలన ఏర్పడే గర్భాశయ బాధలు నయం ఔతాయి.ఇక మొగుడికీ గోరింటకుకి గల అనుబంధం స్త్రీలోని స్త్రీత్వపు హార్మోనుల పనితీరు చక్కగా ఉన్నందు వలన దేహంకూడా అందంగా సున్నితంగా ఉంటుంది. అలా లేతగా ఉన్న చేత పెట్టుకున్న గోరింటాకు మరింత అందంగా పండి కనిపిస్తుంది. ఆ పండటం అనేది ఆమగువ ఆరోగ్యాన్ని సూచిస్తుంది. ఆరోగ్యమే మహాభాగ్యం. అందంగా ఉన్నమ్మాయికి చక్కనిభర్త వస్తాడూ ఆరోగ్యకరమైన దాంపత్యానికి కారణమైన భార్యను ప్రేమిస్తాడుకదా....పెద్దోళ్ళు ఏం చెప్పినా మరీ ఓ పది పన్నెండు మైళ్ల దూరదృష్టి తోనే



చెబుతారండీ.అపోహలేం కాదు. గోరింటి ఆకును అందరం శాస్త్రీయంగా ఆదరిస్తే మనకూ అన్నివిధాలా ఆరోగ్యం ఆనందం.సంవత్సరానికోవారం పుట్టింటికి పోతుందండోయ్ గోరింటాకు (గౌరీ ఆకు) అంటే పార్వతి దగ్గరికి వెళ్లి ఆశాడం అంత ఉండి శ్రావణ మాసంలో వచ్చేస్తుంది..ఆషాఢమాసంలో అక్కడున్నపుడు కూడా తనను మరచిపోకుండా ఉండాలని తప్పక పెట్టుకోవాలనీ కోరిందట.అప్పుడు అమ్మ సరే అని వరము నొసగిందట అందుకు ఆషాఢంలో అందరూ గోరింటాకు పెట్టుకోవాలి పెట్టుకుంటారు కదూ...నేను పెట్టుకున్న కూడా గోరింటాకు..

## పట్టణంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే, ప్రజలు సహకరించాలి..

### ఉమ్మడి జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్..

నీలగిరి వార్త:..

జాతీయ గణాంక శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వేలో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని జమ్మికుంట పట్టణంలో సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్, తెలిపారు.ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, మేనేజర్ జి. రాజిరెడ్డి, జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్,లను వారి కార్యాలయాల్లో కలిసి సర్వేకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. సర్వే లక్ష్యాలు, ప్రాముఖ్యతను వివరించారు.దేశంలో ఉపాధి, నిరుద్యోగం, కార్మిక శక్తి భాగస్వామ్యం, స్వయం ఉపాధి తదితర అంశాలకు సంబంధించిన విశ్వసనీయ మైన గణాంకాలను రూపొందించేందుకు ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపా రు.సర్వేలో మొదటి దశలో కుటుంబాల సాధారణ వివరాలను నమోదు చేసిన అనంతరం, ఎంపికైన కుటుంబాలను మూడు నెలల పాటు ప్రతి నెలా ఒకసారి సందర్శించి మొబైల్ ట్యాబ్ ద్వారా సమాచారాన్ని సేకరిస్తామని తెలిపారు .కుటుంబ సభ్యుల విద్యార్హతలు, విద్యాభ్యాసం, వృత్తి విద్య, ఉద్యోగం, స్వయం ఉపాధి, రోజువారీ కూలి పనులు, పని చేసిన గంటలు, వేతన వివరాలు, మహిళల ఆదాయ వనరులు తదితర వివరాలను నమోదు చేస్తామని పేర్కొన్నారు. అలాగే జొమాటో, స్విగ్గీ, రాపిడో, ఓలా, ఉబెర్ వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పనిచేస్తున్న గిగ్ మరియు ప్లాట్‌ఫారమ్ కార్మికుల వివరాలను కూడా సేకరిస్తామని తెలిపారు.ఈ సర్వే ద్వారా సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, గణాంకాల రూపకల్పనకు మాత్రమే వినియోగిస్తామని ఆయన తెలిపారు. ప్రజలు ఎలాంటి సందేహాలు లేకుండా సరైన సమాచారాన్ని అందించి సర్వే విజయవంతం కావడానికి సహకరించాలని గుర్రం శ్రీనివాస్ గౌడ్, విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజు గౌడ్, బిల్ కలెక్టర్ గుంటి సాయికృష్ణ, మెప్మా సెక్షన్ సిబ్బంది బండి రజిత, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..





# అంతర్‌జిల్లా మోటార్ సైకిల్ దొంగల ముఠా అరెస్ట్

**4 బైక్‌లు స్వాధీనం**

**ప్రత్యేక బృందాలతో ముమ్మర దర్యాప్తు**

**ఐదుగురు నిందితుల అరెస్ట్ - - దొంగిలించిన 3 బైక్‌లు, నేరానికి ఉపయోగించిన మరో బైక్ స్వాధీనం**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సదాశివనగర్ గ్రామానికి చెందిన హనుమంత్ రాజు తన బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్ నం. ఞా-08-న్-8176ను 24.07.2026 రాత్రి తన ఇంటి ముందు పార్క్ చేయగా, మరుసటి రోజు మోటార్ సైకిల్ కనిపించకుండా పోయింది. దీంతో బాధితుడు సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, ఎల్లారెడ్డి డీఎస్పీ పర్యవేక్షణలో, సదాశివనగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో, సదాశివనగర్ ఎస్ఐ పుష్పరాజ్ నేతృత్వంలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, నిందితుల కదలికలు తదితర అంశాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.

కేసు దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన విషయాలు. దర్యాప్తులో ఞా1 షేక్ ఇమ్రాన్, ఞా2 అద్నాన్ ఖాన్, ఞా4 సయ్యద్ జుబేర్, ఞా5 షేక్ అయాన్, ఞా6 సచిన్ విశ్వనాథ్ ఖండేవాల్ కలిసి ఒక ముఠాగా ఏర్పడి, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో వివిధ ప్రాంతాల్లో పార్క్ చేసిన మోటార్ సైకిళ్లను దొంగిలిస్తున్నట్లు వెల్లడైంది.

1 ఇమ్రాన్, 2 అద్నాన్ ఖాన్‌లు 2కు చెందిన +-16-0674పై తిరుగుతూ హోటళ్లు, ఆసుపత్రులు, రైల్వే స్టేషన్లు తదితర ప్రాంతాల్లో పార్క్ చేసిన మోటార్ సైకిళ్లను గుర్తించేవారు. అనుకూలమైన వాహనాలను గుర్తించిన అనంతరం వాటిని దొంగిలించి 4, 5, ఞాలకు తక్కువ ధరలకు విక్రయించేవారు .దొంగిలించిన వాహనాలను కొనుగోలు చేసిన 6లు వాటి అసలు నంబర్ ప్లేట్లను తొలగించి నకిలీ నంబర్ ప్లేట్లు అమర్చుకుని పోలీసులకు అనుమానం రాకుండా వినియోగించేవారు. అనంతరం వాటిని అధిక ధరకు విక్రయించి అక్రమంగా లాభం పొందేందుకు ప్రయత్నించినట్లు దర్యాప్తులో తేలింది.

సదాశివనగర్‌లో హనుమంత్ రాజుకు చెందిన దీఖయిఖయి ౯ాబశ్రీయిఖతీ ఞా-08-న్-8176ను ఞా1 ఇమ్రాన్, ఞా2 అద్నాన్ ఖాన్‌లు దొంగిలించి ఞా6 సచిన్‌కు రూ.7,000లకు విక్రయించినట్లు వెల్లడైంది. ఞా6 సచిన్ అసలు నంబర్ ప్లేట్‌ను తొలగించి వీఎ-26-జదీ-1576 నకిలీ నంబర్ ప్లేట్‌ను అమర్చినట్లు పోలీసులు గుర్తించారు.

తేదీ. 08.08.2026న పద్మాజీవాడి ఎక్స్ రోడ్ బ్రిడ్జి వద్ద పోలీసులు నిందితుల కదలికలను గుర్తించారు. ఞా4 జుబేర్, ఞా5 అయాన్, ఞా6 సచిన్‌లు నకిలీ నంబర్ ప్లేట్లు అమర్చిన దొంగిలించిన పల్సర్ మోటార్ సైకిళ్లపై ప్రయాణిస్తుండగా, ఇమ్రాన్, అద్నాన్ ఖాన్‌లు మరో మోటార్ సైకిల్‌ను దొంగిలించి హైదరాబాద్‌లో విక్రయించాలనే ఉద్దేశంతో ౧ఞా =ఙవతీపై వెళ్తున్నారు.పోలీస్ పెట్రోలింగ్ వాహనాన్ని గమనించిన ఞా1, ఞా2లు తప్పించుకునేందుకు యూ-టర్న్ తీసుకుని వెళ్లేందుకు ప్రయత్నించగా, అప్రమత్తమైన పోలీసులు వారిని వెంబడించి పద్మాజీవాడి ఎక్స్ రోడ్ బ్రిడ్జి వద్ద అదుపులోకి తీసుకున్నారు. అనంతరం మిగతా నిందితులను కూడా అదుపులోకి తీసుకుని విచారించగా, మోటార్ సైకిల్ దొంగతనాలకు సంబంధించిన కీలక వివరాలు వెలుగులోకి వచ్చాయి.



**నిందితుల వద్ద నుండి మొత్తం 4 మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.**

1. దీఖయిఖయి ౯ాబశ్రీయిఖతీ -- అసలు నంబర్: వీఎ-26-జు-8348 । నకిలీ నంబర్: ఞా-18-ఞా-9446
2. దీఖయిఖయి ౯ాబశ్రీయిఖతీ -- అసలు నంబర్: ౧+-18-దీ-1382 । నకిలీ నంబర్: ౧+-16-3642
3. దీఖయిఖయి ౯ాబశ్రీయిఖతీ -- అసలు నంబర్: ఞా-08-న్-8176 । నకిలీ నంబర్: వీఎ-26-జదీ-1576
4. ౧ఞా =ఙవతీ -- ౧+-16-0674 -- నేరాలకు ఉపయోగించిన వాహనం

అదేవిధంగా, నిందితులు పరస్పరం సంప్రదించేందుకు ఉపయోగించిన మొబైల్ ఫోన్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

అంతర్‌జిల్లా స్థాయిలో మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను గుర్తించి, ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, దొంగిలించిన మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకోవడంలో సమర్థవంతంగా పనిచేసిన ఎల్లారెడ్డి డీఎస్పీ, సదాశివనగర్ సీఐ బి. సంతోష్ కుమార్, ఎస్ఐ పుష్పరాజ్ మరియు సిద్ధిఖీ సిబ్బంది ఎండి అజహర్ ఫరూక్, ఏఆర్పిసి శంకర్, సిసిఎస్ టీం కు చెందిన రవి, గణపతిలు జిల్లా ఎస్పీ అభినందించారు.

# బ్లూబెల్స్ హైస్కూల్‌లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

కరీంనగర్ హనుమాన్‌నగర్‌లోని బ్లూబెల్స్ హైస్కూల్‌లో బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, బోనాల పండుగకు సంబంధించిన వివిధ పాత్రలను ప్రదర్శించారు. జానపద పాటలు, నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ జంగా సునీత మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. భావితరాలకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.




# దేవాదుల ప్రాజెక్టు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి.

**ఏరికోరి తెచ్చుకుంటే ఎగిరెగిరి తన్నినట్టు ఉంది ఈ ప్రభుత్వ పనితీరు...**

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.**

**నీలగిరి వార్త :**

ప్రభుత్వం వెంటనే దేవాదుల ప్రాజెక్టు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ..ఆశించిన స్థాయిలో వర్షాలు పడక పంటలు ఎండిపోతున్నాయని,ప్రభుత్వం తక్షణమే స్పందించి దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా తాగు,సాగునీటి అవసరాల కోసమే దేవాదుల ప్రాజెక్టును నిర్మించారని గుర్తుచేశారు. నిబంధనల ప్రకారం నెలకు 6 టి.ఎం.సి ల నీటిని ఎత్తిపోయాల్సి ఉండగా,9 పంపులు నడవాల్సిన చోట 6 లేదా 7 మాత్రమే నడుపుతున్నారని విమర్శించారు. పదవులు పొందిన పాలకుల నిర్లక్ష్యం వల్లే రైతులకు నీళ్లు అందడం లేదన్నారు.?రామప్ప నుంచి గ్రావిటీ ద్వారా గణపురం చెరువుకు నీటిని తీసుకురావడానికి మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 18 కోట్లు వెచ్చించి నిర్ణయం తీసుకున్నాం. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ పనులను పక్కనపడేసింది. నీటిని తెచ్చే మార్గం ఉన్నా, పంటలను ఎండబెట్టడం బాధాకరం. వెంటనే గ్రావిటీ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు.?రైతులకు నీరు అందించడంలో విఫలమైన ప్రభుత్వం, ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచించడం సరికాదని ఎద్దేవా చేశారు. ఏరికోరి తెచ్చుకున్న ప్రభుత్వమే రైతుల పొట్ట కొడుతోందని,రైతుల పక్షాన బిఆర్ఎస్ ఎల్లప్పుడూ పోరాడుతుందని స్పష్టం చేశారు. అదే విధంగా ?అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని గండ్ర కోరారు. వచ్చే ఆగస్టు 15 నాటికి పెంచిన పింఛన్లను లబ్ధిదారులందరికీ పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ మరియు గణపురం మండల బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,




# ప్రతినెలా 150కు పైగా మొబైల్ ఫోన్ల రికవరీ






**ఈ ఏడాది ఇప్పటివరకు ?1.59 కోట్ల విలువైన 994 ఫోన్లు స్వాధీనం**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ మొబైల్ ఫోన్ పోయిందని లేదా చోరీకి గురైందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సులభంగా తిరిగి పొందవచ్చని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర భరోసా ఇచ్చారు. ప్రస్తుత డిజిటల్ కాలంలో మొబైల్ ఫోన్ అనేది కేవలం సమాచార సాధనం మాత్రమే కాకుండా బ్యాంకింగ్ వివరాలు, వ్యక్తిగత ఫోటోలు, కీలకమైన డేటాను కలిగి ఉండే అత్యంత ముఖ్యమైన పరికరమని ఆయన పేర్కొన్నారు. ఫోన్ పోగొట్టుకోవడం వల్ల వ్యక్తిగత భద్రతకు, గోప్యతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నందున, జిల్లా పోలీసు యంత్రాంగం మొబైల్ ఫోన్ల రికవరీపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని వివరించారు.బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలనే లక్ష్యంతో ఇన్‌స్పెక్టర్ సంపత్ పర్యవేక్షణలో, ఆర్ఎస్ఐ బాలరాజు మరియు ఐదుగురు కానిస్టేబుళ్లతో కూడిన ప్రత్యేక సాంకేతిక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ బృందం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రతి నెల సగటున 150 కు పైగా మొబైల్ ఫోన్లను రికవరీ చేస్తూ బాధితుల్లో నమ్మకాన్ని పెంపొందిస్తోందని కొనియాడారు.జిల్లాలో రికవరీల గణాంకాలను వెల్లడిస్తూ.. ఇటీవల నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గత 20రోజుల్లోనే ?32లక్షల విలువైన 200 మొబైల్ ఫోన్లను రికవరీ చేశామని, అలాగే ఈ ఏడాది ఇప్పటివరకు సుమారు ?1.59 కోట్ల విలువైన 994 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. గత ఏడాది కూడా సుమారు ?3 కోట్ల విలువైన 1,834 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని గుర్తుచేశారు.సీఈఐఆర్ పోర్టల్ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు కామారెడ్డి జిల్లాలో మొత్తం 5275 మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి, గుర్తించి సుమారు ?8.44 కోట్ల విలువైన ఫోన్లను బాధితులకు విజయవంతంగా అప్పగించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా మొబైల్ రికవరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రత్యేక బృందాన్ని ఆయన అభినందించారు.మొబైల్ ఫోన్ పోయిన వెంటనే ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని, కాలయాపన చేయకుండా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు, దుర్వినియోగం కాకుండా సిమ్ కార్డును బ్లాక్ చేయాలని సూచించారు. అనంతరం సీఐఆర్ పోర్టల్‌లో ఫోన్ ఐఎంఈఐ నంబర్‌ను బ్లాక్ చేయాలని కోరారు. పోయిన మొబైల్ ఫోన్ల ద్వారా సైబర్ మోసాలు జరిగే అవకాశం ఉన్నందున, గుర్తుతెలియని లింకులు, అనుమానాస్పద కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.రికవరీ అయిన మొబైల్ ఫోన్లను పొందేందుకు బాధితులు తమ వద్ద ఉన్న సంబంధిత ధ్రువపత్రాలతో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్ఎస్ఐ బాలరాజు (ఫోన్: 8712686114) ని సంప్రదించి తమ మొబైల్ ఫోన్లను పొందవచ్చని తెలిపారు.

# రోడ్డుపై 'చేపల వేట'..!

**భూపాలపల్లిలో బీఆర్ఎస్ యూత్ వినూత్న నిరసన!**

**నీలగిరి వార్త :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీలో రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండటంపై బీఆర్ఎస్ యూత్ విభాగం ఆధ్వర్యంలో శనివారం వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ అర్బన్ యూత్ ప్రధాన కార్యదర్శి మహేందర్ యాదవ్ నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.రోడ్డు నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో వర్షపు నీరు గుంతల్లో నిలిచి చెరువులను తలపిస్తున్నాయని, వాహనదారులు, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నాయకులు మండిపడ్డారు. అధికారుల, పాలకుల అలసత్వానికి నిరసనగా రోడ్డుపై చేరిన వర్షపు నీటి గుంతల్లో చేపల వలలు, గాలాలు వేసి చేపలు పడుతూ నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా యూత్ నాయకులు మాట్లాడుతూ.. సుభాష్ కాలనీ ప్రధాన రహదారి పనులు ప్రారంభించి నెలలు గడుస్తున్నా పూర్తి చేయడంలో కాంట్రాక్టర్లు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. వర్షం పడితే చాలు రోడ్డంతా జలమయమై గుంతలు తేలి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి నిలిచిపోయిన రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి, ప్రజల ఇబ్బందులను తీర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, యూత్ ప్రతినిధులు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.



# మెగా డీఎస్సీపై ఆరోపణలకు ఉపాధ్యాయులే సమాధానం

**ప్రతిభతో కొలువు సాధించిన వారిపై రాజకీయ విమర్శలు తగవు: నరవ శశిరేఖ**

**నీలగిరి వార్త:**

పెద్దకడబూరు, ఆగస్టు 8: మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయుల విషయంలో రాజకీయ ఆరోపణలు చేయడం వల్ల నిరుద్యోగుల కష్టాన్ని అవమానించినట్లవుతుందని టీడీపీ కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ అన్నారు. కర్నూలులో ఉపాధ్యాయులు చేపట్టిన ఆత్మగౌరవ ర్యాలీతోనే డీఎస్సీపై వస్తున్న విమర్శలకు సమాధానం లభించిందని పేర్కొన్నారు. శనివారం పెద్దకడబూరులో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. మెగా డీఎస్సీ కోసం వేలాది మంది అభ్యర్థులు నెలల తరబడి పుస్తకాలతో పోరాడి, పోటీ పరీక్షలో తమ ప్రతిభను నిరూపించుకున్నారని తెలిపారు. 16,347 మంది ఉపాధ్యాయుల నియామకం వారి కష్టానికి, ప్రతిభకు దక్కిన ఫలితమని అన్నారు.డీఎస్సీ నియామకాలపై ఆరోపణలు చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. కేవలం రాజకీయ విమర్శలకు పరిమితం కాకుండా అవకతవకలకు సంబంధించిన ఆధారాలను బయటపెట్టాలని శశిరేఖ డిమాండ్ చేశారు. ఒకవేళ ఎక్కడైనా అక్రమం జరిగిందని నిరూపించగలిగితే ప్రజల ముందు వివరించాలని అన్నారు.నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహించిందని తెలిపారు. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో జరిగిన నియామక ప్రక్రియతో వేలాది మంది కుటుంబాల్లో ఆనందం నెలకొందన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగాల కల్పనపై కూడా వైసీపీ నేతలు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని శశిరేఖ అన్నారు. మెగా డీఎస్సీపై అనుమానాలు ఉంటే ఈ నెల అసెంబ్లీ సమావేశాల్లో ఆధారాలతో చర్చకు



రావాలని సూచించారు. ప్రతిభతో కొలువు సాధించిన ఉపాధ్యాయులపై రాజకీయ దుష్ప్రచారం చేయడం మానుకోవాలని ఆమె హితవు పలికారు.

# ఆర్కతల గ్రామంలో నేటి నుండి జరిగే బోనాల పండుగ సందర్భంగా

గ్రామ ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని

గ్రామ మాజీ సర్పంచ్ వడ్డె రాములు



నవాబుపేట మండలం ఆర్కతల గ్రామంలో నేటి నుండి జరిగే బోనాల ఉత్సవాలలో గ్రామ ప్రజలందరూ పాల్గొని సుఖ సంతోషాలతో జరుపుకోవాలని గ్రామ మాజీ సర్పంచ్ వడ్డె రాములు తెలిపారు అదే విధంగా గ్రామంలో మూడు రోజులు జరిగే ఉత్సవాలను గ్రామంలోని ప్రజలందరూ పండగ వాతావరణం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ జరుపుకోవాలని అన్నారు. మొదటిరోజు బోనమ్మ, ఊరడమ్మ రెండవ రోజు రంగం, అదేవిధంగా మూడవరోజు ఎల్లమ్మకు పోచమ్మకు బోనాలతో నైవేద్యాలు చేసి గ్రామ ప్రజలు పూజలు అందుకోవాలని గ్రామ మాజీ సర్పంచ్ వడ్డె రాములు పేర్కొన్నారు.

## ఆగస్టు 9 భారత యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు..

రంగా రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మన్నే నరేందర్ ముదిరాజ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త .**




భారత యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రంగా రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మన్నే నరేందర్ ముదిరాజ్ యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, దేశ యువతకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం మరియు యువత సాధికారత కోసం భారత యువజన కాంగ్రెస్ చేస్తున్న సేవలు చిరస్మరణీయమైనవి. ప్రతి యువ కార్యకర్త ప్రజాసేవనే పరమావధిగా భావించి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పిలుపునిస్తున్నాను అని అన్నారు. యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం ప్రతి కార్యకర్తకు నూతన ఉత్సాహాన్ని, సేవా స్ఫూర్తిని అందించాలని ఆకాంక్షిస్తూ మరోసారి అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు మన్నె నరేందర్ ముదిరాజ్ తెలియజేశారు.

ఎల్ల కొండ నేటి నుండి జరిగే బోనాల పండుగ వేడుకలను

# గ్రామ ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి

నవాబుపేట్ మండల సర్పంచ్ల అధ్యక్షులు ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కావలి కొండలు యాదవ్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబు పెట్ మండలంలోని ఎల్లకొండ గ్రామంలో నిర్వహించనున్న బోనాల పండుగ వేడుకలను గ్రామ ప్రజలందరూ పాల్గొని ఘనంగా జరుపుకోవాలని నవాబుపేట మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కావలి కొండల యాదవ్ పిలుపునిచ్చారు ప్రతి ఇంటి నుంచి బోనాలు తీసుకువచ్చి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు పండుగ సందర్భంగా నిర్వహించే పోతురాజుల విన్యాసాలను గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వీక్షించేలా ఉత్సవాలను సంబరంగా నిర్వహించినట్లు తెలిపారు. గ్రామంలోని పెద్దలు మహిళలు యువత ప్రజలందరూ పాల్గొని బోనాల పండుగను విజయవంతం చేయాలని సర్పంచ్ కొండల యాదవ్ ఉప సర్పంచ్ పెంటని రామచందర్ కోరారు అమ్మవారి ఆశీస్సులతో ఎల్లకొండ గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.




# కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్ భవేష్ మిశ్రా

**నీలగిరి వార్త :**

కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు అనుసరిస్తూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ చేయడం జరిగిందని కలెక్టర్ భవేష్ మిశ్రా వెల్లడించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీ.సీ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం సమా కొనసాగుతుండగా, హేతుబద్దీకరణ చేసిన మీదట వాటి సంఖ్య 1591 కి చేరిగిందన్నారు. కొత్త పోలింగ్ కేంద్రాలు ప్రతిపాదించిన వాటిలో ఆర్మూర్ నియోజకవర్గం ఆర్ ప్రక్రియ అమలు పురోగతి గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ వివరిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, నిజామాబాద్, బాన్సువాడ ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రవీందర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. నిజామాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారి గారిచే జారీ చేయనైనది

ఎమ్మార్పీఎస్ నవాబుపేట్ మండల ఇన్చార్జ్. దాసరి సుధాకర్ ఆధ్వర్యంలో

# ఎమ్మార్పీఎస్ నవాబుపేట్ మండల నూతన కమిటి అధ్యక్షుడిగా ఎన్ శేఖర్ మాదిగ





సెప్టెంబర్ 9న చలో వరంగల్ ఎమ్మార్పీఎస్ జాతీయ మహా సభను విజయవాతం చేద్దాం జిల్లా ఇంచార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ,జిల్లా మాజీ అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ.

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పేట్ మండలం**

శనివారం నవాబుపేట మండల కేంద్రంలో ,ఎమ్మార్పీఎస్ నవాబుపేట్ మండల ఇంచార్జి దాసరి సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో ఆయన అధ్యక్షత నలో ఎమ్మార్పీఎస్ మండల కమిటి ఎన్నిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా ఇంచార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, మాజీ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ, జిల్లా నాయకులు గుట్టకింది రవి మాదిగ, చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ హాజరు అయ్యారు...

**ఎమ్మార్పీఎస్ నవాబుపేట్ మండల కమిటి ఎన్నిక చేశారు..**

మండల కమిటి అధ్యక్షుడిగా ఎన్ శేఖర్ మాదిగ, అధికార ప్రతినిధి కె శ్రీనివాస్ మాదిగ, ప్రధాన కార్యదర్శి ఎం నర్సింలు మాదిగ,ఉప అధ్యక్షుడిలు ఎం శివ మాదిగ, పి, నర్సింలు మాదిగ, మేకల శ్రీనివాస్ మాదిగ,కోశాధికారి గా బి,పరమేశ్ కార్యదర్శిలు ఏం,పరమేశ్ మాదిగ,డి మహేందర్ మాదిగ, ౼రమేష్ మాదిగ, సహాయ కార్యదర్శి డి, ఉశయ్య మాదిగ, జి, రమేష్ మాదిగ, ఎం, శ్రీనివాస్ మాదిగ, తరుణ్ మాదిగ, ఎన్,ప్రభాకర్, నరేష్ మాదిగ, గౌరవ సలహాదారులు చంద్రయ్య మాదిగ, బుచ్చయ్య మాదిగ, నర్సింలు మాదిగ, కాముని గోపాల్ మాదిగ, ప్రకాష్ మాదిగ,లను నియమించారు.. అనంతరం ఈ సమావేశన్నీ ఉద్దేశించి జిల్లా ఇంచార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, మాజీ జిల్లా కోడిగంటి మల్లికార్జున్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వర్గీకరణ ఫలాలు అందుకోవాలి సూచించారు, మాదిగ జాతి అన్ని రంగాల్లో ముందుకు తేవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ. 32సం" రాలుగా అహర్నిశలు శ్రమిస్తున్నారు జాతి హక్కులు కోసం ఆత్మగౌరం కోసం, శ్రమిస్తున్నారు ఆయన ఉద్యమానికి మద్దతుగా వికారాబాద్ జిల్లా నుంచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు అనంతరం నూతన కార్యవర్గానికై నియామక పత్రాన్ని అందించారు శుభాకాంక్షలు తెలిపారు మండల వ్యాప్తంగా అన్ని వర్గాలకు అండగా ఉండాలని కమిటి సభ్యులకు సూచించారు..ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రవి కుమార్ మాదిగ,చిట్టిగిద్ద కృష్ణన్న మాదిగ, నర్సింలు మాదిగ,పరమానందం, రత్నం మాదిగ, చిట్టి గిద్ద గ్రామ అధ్యక్షులు ప్రేమ్ కుమార్,దేవయ్య మాదిగ, రామచందర్ మాదిగ, శివ మాదిగ, భూపాల్ వివిధ గ్రామాల కమిటీలు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా శ్రీశ్రీశ్రీ విజయ దుర్గ భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవం..

మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త -**

శేరిలింగంపల్లి డివిజన్... ప్రశాంతి నగర్ లోని శ్రీశ్రీశ్రీ విజయ దుర్గ భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను. ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయి. ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ అశోక్, అశోక్, మురుగేష్, శ్రీనివాస్, సత్తి కుమార్, గోపాల్, ప్రణేష్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజకుమార్, సుధాకర్ రెడ్డి, కృష్ణ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు. సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లి లోఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు..

తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త :**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ చీఫ్ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ బండారపు నరసయ్య గౌడ్ సూచనలతో రంగారెడ్డి జిల్లా శేర్లింగంపల్లిలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో పండుగ సాయన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన పోరాట స్ఫూర్తిని, బడుగు బలహీన వర్గాల కోసం చేసిన పోరాటాన్ని నాయకులు స్మరించుకున్నారు. "పండుగ సాయన్న పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి జిల్లా అధ్యక్షుడు బండారి రమేష్ యాదవ్.. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారి రమేష్ యాదవ్ మాట్లాడుతూ, "పండుగ సాయన్న సామాజిక న్యాయం కోసం, అణగారిన ప్రజల హక్కుల కోసం చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శం. ఆయన ధైర్యం, పోరాట పటిమ ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు బడుగు--బలహీన వర్గాలకు స్ఫూర్తిదాయకం. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ బీసీల హక్కులు, ఆత్మగౌరవం, రాజకీయ రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పోరాడాలి" అని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, బడుగు--బలహీన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం సాధించడమే పండుగ సాయన్న వంటి మహనీయులకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షుడు ఆర్.కె. సాయన్న, ఐక్యవేదిక ఛైర్మన్ భేరి రామచంద్ర యాదవ్, రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా అధ్యక్షుడు విజయ్ యాదవ్, శ్రీకాంత్, పద్మ, వాసుకి, నీలవేణి, శేర్లింగంపల్లి నియోజకవర్గ కార్యవర్గ సభ్యుడు కురుమూర్తి, కృష్ణ, బిసి ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బండి రామకృష్ణ గౌడ్, నరసింహతో పాటు రంగారెడ్డి జిల్లా మరియు శేర్లింగంపల్లి పార్టీ కార్యవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు మరియు హాజరైన ప్రతి ఒక్కరికీ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# విదేశీ పర్యటన ముగించుకొని వచ్చిన ఎమ్మెల్యే కాలే యాదయ్యకు ఘన స్వాగతం

నవాబు పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావు గారి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్యకు నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. రావు గారి వెంకట్ రెడ్డి ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్యను శాలువతో సత్కరించి పూలమాలలతో పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు విదేశీ పర్యటన విజయవంతంగా ముగించుకొని తిరిగి వచ్చిన ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో. పిఎసిఎస్ చైర్మన్. పోలీస్ రాంరెడ్డి, మండల సీనియర్ నాయకులు. చిట్టెపు మల్లారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు కందాడ నాగిరెడ్డి, ఎత్రాజ్ పల్లి గ్రామ సర్పంచ్ జగన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ప్రభాకర్, ప్రకాష్,ఆనంద్ రెడ్డి, గంజాయి రాములు, ఏం సి డైరెక్టర్ ఖదీర్, యాదవ రెడ్డి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# వార్డు నెంబర్ 7లో అభివృద్ధి ఆగదు

- కౌన్సిలర్ ఇర్షాద్

**తాండూరు, ఆగస్టు 8 :**



పట్టణంలోని వార్డు నెంబర్ 7లో అభివృద్ధి ఆగదని మున్సిపల్ కౌన్సిలర్ ఇర్షాద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో సీసీ రోడ్ల పనులు ప్రారంభించడం జరిగింది. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఎన్టీఆర్ కాలనీలోనే కాదు వార్డ్ నెంబర్ 7 లో మొత్తం అభివృద్ధి చేయించే బాధ్యత నాదే అని ఇర్షాద్ అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకునే దిశగా ఒక్కో పని పూర్తి చేస్తూ ముందుకు వెళ్తాన్నారు. ప్రజల ప్రేమ, ఆశీర్వాదం ఉన్నంతకాలం రాబోయే రోజుల్లో వార్డ్ నెంబర్ 7లో పెండింగ్‌లో ఉన్న ప్రతి పనిని పూర్తి చేయించేందుకు కృషి చేస్తానన్నారు.
ఎవరు ఎంత అడ్డుకున్నా... అభివృద్ధి పనులు మాత్రం ఆగవన్నారు. దమ్ముంటే ఆపే ప్రయత్నం చేయండి... ప్రజల కోసం చేసే పని ఆగదన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటే నా బాధ్యత...చెప్పింది చేసి చూపించడమే నా లక్ష్యం అన్నారు.

# ఎమ్మిగనూరులో 'జన విశ్వరూపం' మూవీ షూటింగ్ హల్‌చల్





**ఎమ్మిగనూరు ఆగస్టు 8 నీలగిరి వార్త**

ఎమ్మిగనూరు: పట్టణంలో 'జన విశ్వరూపం' సినిమా షూటింగ్ సందడి నెలకొంది. ఎమ్మిగనూరులోని ఎస్‌బీఐ ఆఫీస్ సమీపంలో హీరో, హీరోయిన్లపై కీలకమైన ప్రేమ సన్నివేశాలను చిత్రీకరించడంతో షూటింగ్ ప్రాంతం సందడిగా మారింది. షూటింగ్‌ను తిలకించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. షూటింగ్ జరుగుతున్న విషయం తెలుసుకున్న అభిమానులు, స్థానికులు అక్కడికి చేరుకుని సినిమా చిత్రీకరణను ఆసక్తిగా తిలకించారు. హీరో--హీరోయిన్ మధ్య చిత్రీకరించిన ప్రేమ సన్నివేశాలు అక్కడి ప్రజలను ఆకట్టుకున్నాయి. దీంతో షూటింగ్ ప్రాంతం కొద్దిసేపు సందడిగా మారింది. ఈ సందర్భంగా దర్శకుడు మధు మాట్లాడుతూ ఏప్రిల్ నాటికి సినిమా షూటింగ్‌ను పూర్తిచేసి, చివరి వారంలో 'జన విశ్వరూపం' సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ చిత్ర హీరో నిరీక్షన్ నందవరం మండలం గంగవరం గ్రామానికి చెందినవారు కాగా, దర్శకుడు మధు కోసిగి ప్రాంతానికి చెందినవారు కావడంతో స్థానికంగా ఈ సినిమాపై మరింత ఆసక్తి నెలకొంది. తమ ప్రాంతానికి చెందిన యువ ప్రతిభావంతులు సినీ రంగంలో అడుగులు వేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం



చేస్తున్నారు. స్థానిక ప్రాంతాల అందాలను తెరపై ఆవిష్కరిస్తూ రూపొందుతున్న 'జన విశ్వరూపం' సినిమా ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి. సినిమా విడుదల కోసం అభిమానులు, సినీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఆపదలో ఆదుకున్న 'తెలుగుదేశం' కుటుంబం

### ప్రాణాపాయ స్థితిలో విజయ్‌కు వైద్య సాయం..

### రూ.2,54,129 ఎల్‌ఓసీ మంజూరు

**నీలగిరి వార్త:**

పెద్దకడబూరు, మండలంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ నిరుపేద కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలిచింది. పెద్దకడబూరు మండల కేంద్రానికి చెందిన జె. విజయ్‌కుమార్ (35) గత తొమ్మిది నెలలుగా తీవ్రమైన వాస్క్యులర్ వ్యాధితో బాధపడుతున్నారు. అత్యవసరంగా శస్త్రచికిత్స చేయాల్సి ఉండగా ఆర్థిక ఇబ్బందులతో కుటుంబం దిక్కుతోచని పరిస్థితిలో ఉండటంతో టీడీపీ నాయకులు చొరవ తీసుకున్నారు. విజయ్ పొట్ట భాగంలోని ప్రధాన రక్తనాళాలు పూర్తిగా మూసుకుపోవడంతో శరీరంలోని ముఖ్యమైన అవయవాలకు రక్తప్రసరణ సరిగా జరగడం లేదని వైద్యులు నిర్ధారించారు. ఆహారం తీసుకున్న ప్రతిసారీ తీవ్రమైన కడుపునొప్పి రావడంతో పాటు చేతులు, కాళ్లకు వాపు వస్తుండటంతో ప్రస్తుతం గంజి మాత్రమే తీసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కర్నూలు, హైదరాబాద్, బెంగళూరులోని పలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించినా ఫలితం లేకపోవడంతో తమిళనాడులోని వెల్లూరు ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించారు. వెంటనే వాస్క్యులర్ సర్జరీ చేయాలని, ఇందుకు భారీగా ఖర్చు అవుతుందని వైద్యులు సూచించారు.

**మీడియా కథనాలతో స్పందన**

విజయ్ దీనస్థితిపై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో కథనాలు రావడంతో విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్. రమాకాంత్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీమతి నరవ శశిరేఖ వెంటనే స్పందించారు. ఈ విషయాన్ని మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌చార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. విజయ్‌కు అత్యవసర వైద్యం అవసరమని గుర్తించిన రాఘవేంద్రరెడ్డి ముఖ్యమంత్రి కార్యాలయానికి ఎల్‌ఓసీ కోసం ప్రతిపాదనలు పంపించారు. స్పందించిన సీఎం కార్యాలయ అధికారులు రూ. 2,54,129 విలువైన ఎల్‌ఓసీని మంజూరు చేశారు.

**నిమ్స్‌లో శస్త్రచికిత్సకు ఏర్పాట్లు**

మంజూరైన ఎల్‌ఓసీ లేఖను శనివారం నరవ దంపతులు విజయ్ భార్య మారెమ్మకు అందజేశారు. విజయ్‌ను హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స కోసం చేర్పించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా విజయ్ భార్య మారెమ్మ మాట్లాడుతూ.. తమ కుటుంబం ఆపదలో ఉన్న సమయంలో స్పందించి ఎల్‌ఓసీ మంజూరు చేయించేందుకు కృషి చేసిన ఎన్. రమాకాంతరెడ్డి, శ్రీమతి నరవ శశిరేఖ, ఎన్. రాఘవేంద్రరెడ్డితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. విజయ్‌కు నిమ్స్‌లో జరగనున్న





శస్త్రచికిత్స విజయవంతం కావాలని, ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో స్వగ్రామానికి తిరిగి రావాలని శ్రీమతి నరవ శశిరేఖ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ టి. ఆంజనేయులు, డి. మల్లికార్జున, బొగ్గుల తిక్కన్న, కార్తికేయ, ఎం. రామన్న, జె. హనుమంతు, బి. సుధాకర్, బి. సందీప్, బి. జైపాల్, డీలర్స్ ఎం. ఆదాము, బి. ఇమ్మానుయేలు, జి. ఆశీర్వాదం, బుడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

# సింగూర్ నీటిని తాగునీటి అవసరాలకే వినియోగించాలి

### వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సింగూర్ జలాశయంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకే వినియోగిస్తూ, రానున్న వర్షాలను సద్వినియోగం చేసుకునేలా ముందస్తు చర్యలు చేపట్టాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో శనివారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధ్యక్షతన నిర్వహించిన జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ వర్చువల్ విధానం ద్వారా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, సింగూర్ జలాశయంలో ప్రస్తుతం 4.140 టీఎంసీల నీరు నిల్వ ఉందని, జలాశయానికి మరమ్మతులు చేపడుతున్నందున పూర్తి సామర్థ్యం మేరకు నీటిని నిల్వ చేయలేని పరిస్థితి ఉందని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాలకు వినియోగించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న నీటి నిల్వ సుమారు 60 నుంచి 90 రోజుల వరకు తాగునీటి అవసరాలను తీర్చగలదని తెలిపారు. రానున్న రోజుల్లో సమృద్ధిగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సింగూర్ జలాశయంలో మరో 4 టీఎంసీల వరకు వరద నీటిని నిల్వ చేసుకునేలా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. తద్వారా నిజామాబాద్, కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రానున్న ఐదారు నెలల పాటు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడవచ్చని పేర్కొన్నారు. జలసిరి కార్యక్రమాల ద్వారా భూగర్భ జలాల పెంపువర్షపు ప్రతి చుక్కను ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించే లక్ష్యంతో కామారెడ్డి జిల్లాలో జలసిరి కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. వర్షపు నీటిని నిల్వ చేయడం, భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టడం ద్వారా భూగర్భ జలమట్టాలను పెంచేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అలాగే కామారెడ్డి జిల్లాలోని కౌలాస్ నాలా, పోచారం ప్రాజెక్టులు పూర్తిస్థాయి నీటిమట్టాన్ని సంతరించుకున్నాయని తెలిపారు. ఆయకట్టు పరిధిలోని పంటలకు సాగునీటిని అందించేందుకు అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటి నిర్వహణ, పంటల ప్రణాళికపై అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఉమ్మడి జిల్లాలోని నిజాంసాగర్, శ్రీరాంసాగర్, సింగూర్, కౌలాస్ నాలా, పోచారం, రామడుగు తదితర జలాశయాల నీటి నిల్వల పరిస్థితి, ఆయకట్టు పంటలకు సాగునీటి సరఫరా, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, పంటల వైవిధ్యీకరణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, నిజామాబాద్ గ్రామీణ మ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతిరెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, అదనపు కలెక్టర్ వి. భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, జిల్లా రెవెన్యూ అధికారి గీత, నీటి పారుదల, భూగర్భ జలాలు, వ్యవసాయ, ఉద్యానవన కామారెడ్డి అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి. బాన్స్వాడ ఆర్డిఓ రవీందర్ రెడ్డి. కామారెడ్డి వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి.
తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ కల్పవృక్ష కామధేను అభయారణ్య బాలాంజనేయ స్వామి దేవస్థానాన్ని సందర్శించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బిక్నూర్ మండలంలోని శ్రీ కల్పవృక్ష కామధేను అభయారణ్య బాలాంజనేయ స్వామి దేవస్థానాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, బాలాంజనేయ స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఆలయ సభ్యులు, భక్తులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను ఆలయ సభ్యులు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆలయానికి అవసరమైన విద్యుత్ సౌకర్యం, నీటి వసతి, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేలా కృషి చేయాలని గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కౌన్సిలర్, కామారెడ్డి సేవల జిల్లా అధ్యక్షులు గడ్డమీద మహేష్, డిసిసి ఉపాధ్యక్షులు, పంపరి లక్ష్మణ్, కామారెడ్డి నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షులు, మెహర్ బాబా గౌడ్, మాజీ కౌన్సిలర్లు, జమీల్, రంగా రమేష్ గౌడ్, యూత్ సేవాదళ్ అధ్యక్షులు నర్సల్లా మహేష్, బండారి శ్రీకాంత్, పండు శ్రీకాంత్, రాహుల్, శశి, సరుగు సందీప్, చింటూ, యూత్ సభ్యులు, ఆలయ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం

### క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో

### ఆగస్టు 10న జరిగే జైల్ భరో ను జయప్రదం చేద్దాం

### నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

### సిఐటియు జిల్లా చంద్రశేఖర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని యూనియన్ ఆఫీసులో సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో ఆగస్టు 10న జరిగే జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని , ప్రభుత్వ రంగ సంస్థలు బ్యాంక్, రైల్వేస్, పోస్టల్ ,టెలికం, సింగరేణి, విమానాయా తదితర తదితర సంస్థలను ప్రైవేటీకరణ చేయకూడదు. ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించాలి. మందులపైన ప్రభుత్వాలు విధించిన పనులన్నింటిని రద్దు చేయాలి తదితర డిమాండ్ల సాధనకై క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా ఆగస్టు 10న జరిగే జైలు భరో నిరసన కార్యక్రమం లో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే నిరసనలో జిల్లాలో ఉన్న అన్ని రకాల కార్మికులు, ఉద్యోగులు, రైతులు, వ్యవసాయ కార్మికులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజనర్సు, సత్యం గ్రామపంచాయతీ జిల్లా అధ్యక్షులు బాల్నర్సు నాయకులు అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇందిరా బాబాయ్ లక్ష్మి సవిత ఆశా యూనియన్ నాయకులు ఇందిరా రాజశ్రీ మమత మున్సిపల్ యూనియన్ నాయకులు ఆయాజ్ ,మహమ్మద్, సంతోష్, నర్సింగ్ రావు, ప్రభు ఏడారపు రాజు దీవెన శివ రాజవ్వ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు వెంకటేష్ కిష్ట గౌడ్ దుర్గయ్య ప్రమీల అమాలి సంఘం నాయకులు బిల్డింగ్ వర్కర్స్ నాయకులు సాయిబాబా ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.





# ఏ పురాణాలలోనూ కుల వివక్షత లేదు






**రాజకీయ అవసరాలలో నలిగిపోతున్న కులం**

**దేశాన్ని పట్టిపీడిస్తున్న కుల జాడ్యం**

**సమన్వయంతో కుల సమస్యను సంస్కరించాలి**

**ఎస్ఎస్ వేదిక శిక్షణా తరగతులలో భాస్కర యోగి**

**ఖమ్మం నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 8:**

ఏ పురాణాలలోనూ కుల వివక్షత లేదని, హిందూ మతాన్ని దెబ్బ తీసేందుకే దేశ వ్యతిరేక శక్తులు కులాన్ని తెరపైకి తీసుకు వచ్చారని ప్రముఖ కవి రచయిత భాస్కర్ యోగి స్పష్టం చేశారు. సామాజిక సమరసతా వేదిక రెండు రోజుల శిక్షణ తరగతులలో భాగంగా మొదటి రోజు శనివారం ఘట్కేసర్ అన్నోజిగూడలో గల రాష్ట్రీయ విద్యా కేంద్రం (ఆర్ వికె) పాఠశాలలో జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణా తరగతులను ప్రారంభించారు. వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నరేష్ బాబు అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమాజాన్ని పట్టిపీడిస్తున్న కుల సమస్య ఒక్కోసారి ప్రతిబంధకంగా ఉంటుందని మరోసారి నదీ ప్రవాహంగా ఉంటుందని అన్నారు. ఈ రెండు విధానాలను సమన్వయం చేసి కుల సమస్యను నివారించేందుకు సరియైన ఉద్యమాలు దేశంలో లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఏ రాజకీయ పార్టీకి కోపం వచ్చినా కుల సమస్యను ఒక ఆయుధంగా మలచుకొని తమ రాజకీయ అవసరాలను వెల్లదీస్తున్నారన్నారు. కుల వివక్షత విషయంలో కొందరు అంబేద్కర్ వాదులు, కొందరు పూలేవాదులు, మరికొందరు కంచె ఐలయ్యవాదులు ముందుకు వస్తున్నారని, సమన్వయంతో ఈ సమస్యను సంస్కరణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఉత్తర భారత దేశంలో తులసి రాందాస్ ఎంత గొప్పవాడో నిమ్న కులాల జాతికి చెందిన సంత్ రవిదాస్ అంత గొప్పవాడని ఆయన అన్నారు. సంత్ రవిదాస్ మాదిరిగానే కన్నడ ప్రాంతంలో బసవేశ్వరుడు, తెలుగు రాష్ట్రాలలో బ్రహ్మంగారు నిమ్న జాతుల వారిని ప్రభావితం చేశారన్నారు. మంగళపల్లి శ్రీహరి మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం చూసేందుకే సామాజిక సమరసతా వేదిక పనిచేస్తుందన్నారు. భారతదేశంలో పోర్చుగీసులు పాలించిన కాలంలో దేశంలో కుల సమస్య వేళ్లూనుకుందన్నారు. వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నరేష్ బాబు, రాష్ట్ర కార్యదర్శి కీసర జైపాల్ రెడ్డి మాట్లాడుతూ తమ వేదిక 1983లో ఏర్పాటిందని ఆనాటి నుండి నేటి వరకు సమాజంలో అనేక రుగ్మతల సమస్యల పరిష్కారం కోసం తాము పని చేస్తున్నామన్నారు. 1500 సంవత్సరాల క్రితం తలెత్తిన కుల సమస్య వలన దేశంలో ఐక్యత లోపించిందన్నారు. అమల మాట్లాడుతూ స్వార్థాన్ని పక్కన పెట్టి సమాజ మార్పు కోసం పని చేయాలన్నారు. తాను గృహిణిగా ఉంటూనే నల్లమల అడవులలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య పట్ల స్పందించి వారి కోసం పనిచేస్తున్నామన్నారు. ఏ మహిళ కూడా సమస్యల బారిన పడకుండా ఉండాలని బలమైన కోరికతో తాను ఒక సంస్థను నడుపుతున్నానన్నారు. ఆ విధంగా మహిళల కోసం సమాజ అభ్యున్నతి కోసం తాము పాటుపడుతున్నామన్నారు. విదేశాల ఉద్యోగాల మోజులో తల్లిదండ్రులు అనాథలైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మంచి సమాజంగా ముందుకు పోవాలంటే ముఖ్యంగా తల్లి ప్రవర్తనే ఆధారపడి ఉంటుందని ఈ విషయాన్ని ప్రతి మహిళ గుర్తించి బాధ్యతాయుతంగా ప్రవర్తించాలన్నారు. మధ్యాహ్నం జరిగిన సెషన్స్ లో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, సామాజిక సమరసతా వేదిక అఖిల భారత కన్వీనర్ శ్యాం ప్రసాద్, ఎస్సీ హక్కుల పోరాట సమితి నేత కొంపల్లి అరవింద కుమార్, సంచారం మండలి రాష్ట్ర కార్యదర్శి చిరంజీవి మాట్లాడుతూ సామాజిక సమరసతా వేదిక చేపట్టిన కార్యక్రమాలను ముందుకు తీసుకోవాలని కోరారు. సామాజిక సమరసతా వేదిక తెలంగాణ ప్రాంత సంయోజకులు అప్పాల ప్రసాద్ జి నేతృత్వంలో జరిగిన కార్యక్రమాల అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

# హనుమకొండ రాంనగర్ షైన్ హైస్కూల్లో.

# అట్టహాసంగా బోనాల పండుగ వేడుకలు.





**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ రాష్ట్రానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగను హనుమకొండ రాంనగర్‌లోని షైన్ హై స్కూల్‌లో అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు ఎత్తుకుని ఊరేగింపులో పాల్గొనగా, పోతరాజులు, అమ్మవారి వేషధారణలో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడగా, విద్యార్థుల ప్రదర్శనలు తల్లిదండ్రులు ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రాంనగర్ షైల్ హై స్కూల్ నుండి భువనేశ్వరి మాత ఆలయం వరకు బోనాలు తలపై ఎత్తుకొని విద్యార్థులతో పాటు పాఠశాల ఆధ్యాపకులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమం ద్వారా చిన్నారులకు తెలంగాణ సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రగతి రెడ్డి మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం బోనాలు, బతుకమ్మ, సంక్రాంతి, వినాయక చవితి వంటి అన్ని ప్రధాన పండుగలను ఘనంగా నిర్వహిస్తూ, వాటి చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తున్నామని తెలిపారు. పిల్లల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందించడమే తమ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

## బెంగుళూరులో జరిగిన ఓబీసీ 11వ జాతీయ మహాసభలో పాల్గొన్న.

# బీసీ లకు జనాభా దామాషా రిజర్వేషన్లు పార్లమెంటులో ప్రవేశ పెట్టాలి.

**డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**




కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆగస్టు 7న జరిగిన అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహా సభకు కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరైన సభలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కు 2 నిమిషాల సమయం కల్పించారని తెలిపారు. బీసీ మహాసభలో డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ 2023 ఎన్నికల సమయంలో కామారెడ్డి సభలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీనీ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కులగణన చేపట్టాలని సూచించారు. బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేసేంత వరకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని నిలదీసి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేంత వరకు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పై పార్లమెంటులో ఒత్తిడి తేవాలని కాంగ్రెస్ పార్టీనీ డ్యాగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కర్ణాటక రాష్ట్రం లోని బెంగళూరు లో జరిగిన 11వ ఓబీసీ సమావేశంలో నాకూ అవకాశం కల్పించిన జాజుల శ్రీనివాస్ గౌడ్ కు వరంగల్ జిల్లా తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సంగని మల్లేశ్వర్, విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాడి మల్లయ్య యాదవ్, అరెగంటి నాగరాజు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, జిల్లా యూత్ అధ్యక్షుడు కదారి సురేష్ యాదవ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, బహుజన నాయకుడు శనిగరపు సుమన్, కంచ కుమారస్వామి కురుమ, చెన్నూరి స్వామి ముదిరాజ్ లతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇటీవల మరణించిన తెలంగాణ ఉద్యమకారుడు మాజీ ఎమ్మెల్యే.

**పెద్ది సుదర్శన్ రెడ్డికి నివాళులర్పించిన.**

**కాలనీల గౌర అధ్యక్షుడు, అధ్యక్షుడు శ్రీ రామానుజం జగదీశ్వర్ స్వామి,కర్నె రవీందర్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



తెలంగాణ ఉద్యమకారుడు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం చెందిన తర్వాత వాళ్ల కుటుంబ సభ్యులను పరామర్శించి సుదర్శన్ రెడ్డి సంతాపం ప్రకటన తెలిపినారు ఈ కార్యక్రమంలో కాలనీల అధ్యక్షుడు కర్నే రవీందర్, గౌరవ అధ్యక్షులు శ్రీ రామాంజ జగదీశ్వర్ స్వామి, ప్రధాన కార్యదర్శి ఎండి ఉల్ఫత్, డాక్టర్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## రంగశాయిపేటలోని సౌజన్య హైస్కూల్‌లో ఘనంగా బోనాల వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొన్నారు. విద్యార్థులు పోతురాజు, అమ్మవారి వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలు ఎత్తుకొని భక్తిశ్రద్ధలతో వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విలాసాగరం రామనాథం, కరస్పాండెంట్ విలాసాగరం విశ్వనాథ్, దీపా, పాఠశాల ఉపాధ్యాయినీ , ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. బోనాల వేడుకలు విద్యార్థుల్లో ఆనందోత్సాహాలను నింపాయి.




## ఫుక్రా బిరాదరి గ్రామ అధ్యక్షుడిగా మహ్మాద్ ఫెరోజ్ ఏకగ్రీవం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఫుక్రా బిరాదరి శంభునిపేట గ్రామ అధ్యక్షుడిగా అదే ప్రాంతానికి చెందిన మహ్మాద్ ఫెరోజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నగరంలోని శంభునిపేట గిరి ప్రసాద్ నగర్ లో ఫుక్రా బిరాదరి దీజ జు4 తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఫక్రోద్దిన్ ఆధ్వర్యంలో ఫుక్రా బిరాదరి పలు మండల అధ్యక్షులు, కుల పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఫుక్రా బిరదారి శంభునిపేట గ్రామ అధ్యక్షుడిగా మహమ్మద్ ఫేరోజ్ ను, ఉపాధ్యక్షుడిగా సయ్యద్ బషీర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఫుక్రా బిరాదరి గ్రామ అధ్యక్షుడిగా ఎన్నికైన మహమ్మద్ ఫిరోజ్ మాట్లాడుతూ ఫుక్రా బిరాదరిల అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఫక్రుద్దీన్, గ్రామ కుల పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ కులపెద్దలు మహ్మాద్ ఉల్ఫత్, రఫీక్, వహీద్, భోలేషా, సయ్యద్ షబ్బీర్, పలువురు యువకులు తదితరులు పాల్గొన్నారు. గ్రామ అధ్యక్షుడిగా ఎన్నికైన మహ్మాద్ ఫెరోజ్, ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సయ్యద్ బషీర్ ను పలువురు అభినందించారు.



# మేరుగు అశోక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కళ్లజోళ్ల పంపిణీ.

**వరంగల్ బూరో నీలగిరి వార్త.**

శివనగర్ 34,35 డివిజన్ల పరిధిలో జూలై 29 మేరుగుఅశోక్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన ఉచిత కంటి పరీక్షలు సందర్భంగా కంటి అద్దాలు ఇస్తామన్న హామీ మేరకు ఈరోజు మేరుగు అశోక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కళ్ళజోళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ జర్నలిస్ట్ బుదారపు శ్రీనివాస్ ట్రస్ట్ వ్యవస్థాపకులు 35 డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ క్యాండిడేట్ మేరుగు అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొని అద్దాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవ కార్యక్రమలను అభినందించారు. కంటి అద్దాలు కాకుండా అపరేషన్స్ చేపించడం గొప్ప కార్యక్రమం అని, ఇలాంటి సేవ కార్యక్రమలకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 35 పద్మశాలి అధ్యక్షులు గడ్డం రవి, 34 పద్మశాలి కార్యదర్శి వెంగళదాస్ కృష్ణ, ట్రస్ట్ సభ్యులు అంకతి అఖిల్, బజ్జూరి అంజయ్య, గటిక రాంచందర్, గడ్డం సాయి విక్షిత్, కస్తూరి రాహుల్, గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.




# వడుప్సా వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో. టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం నాగార్జున ప్రైమ్ స్కూల్ .

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త .**

శనివారం వడుప్సా వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో టీచర్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం నాగార్జున హై స్కూల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ టీచర్స్, హైస్కూల్ టీచర్స్ కి విడివిడిగా వేరు వేరు సబ్జెక్ట్ తెలుగు, హిందీ, ఇంగ్లిష్, మాథ్స్, ఫిజికల్ సైన్స్, బయోలజికల్ సైన్స్, సోషల్ సైన్స్ ఎక్స్ పర్ట్ స్టేట్ సబ్జెక్ట్ రిసోర్స్ ఫర్సన్స్ లతో ట్రైనింగ్ ఫోగ్రామ్ జరిగింది. ఈ ట్రైనింగ్ లో 1వ. క్లాస్ నుండి 5వ. క్లాస్ వరకు ప్రత్యేకంగా టీచింగ్ ఎబిలిటీస్ ఇంప్రుమెంట్ చేయడం, క్లాస్ రూమ్ లో ఏఐ టెక్నాలజీ వినియోగించడం, టెక్నాలజీ వినియోగిస్తు పిల్లలకు కమ్యూనికేషన్ స్కిల్స్ ఎబిలిటీస్ ఇంప్రుమెంట్ కలిగే విధంగా టీచింగ్ ఎలా చేయాలో తెలియజేస్తు కొనసాగింది. 6వ.క్లాస్ నుండి 10వ.క్లాస్ వరకు సబ్జెక్ట్ తెలుగు, హిందీ, ఇంగ్లిష్, మాథ్స్, ఫిజికల్ సైన్స్, బయోలజికల్ సైన్స్, సోషల్ సైన్స్ )వారిగా సబ్జెక్ట్ ఎక్సుర్ట్స్ సబ్జెక్టు ఎలా బోధించాలి ఎన్.సి.ఆర్.టి. ఎస్.సి.ఆర్.టి.ల బ్లూ ప్రింట్ ఏమిటి టెక్నాలజీ ఉపయోగించి బ్లూ ప్రింట్ ఆధారంగా టీచర్స్ టీచింగ్ చేసే విధానాన్ని చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం వడుప్సా వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు. శ్యామ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో నిస్సా వైస్ ప్రెసిడెంట్ జే.ఎస్.పరంజ్యోతి, ట్రస్మా రాష్ట్ర కార్యదర్శి ఎన్.వెంకటేశ్వర్ రావు , కార్యదర్శి వడుప్సా వరంగల్ జిల్లా టి.జ్ఞానేశ్వర్ సింగ్ , ఏ.సతీష్ కోశాధికారి, వడుప్సా వరంగల్ జిల్లా, వడుప్సా వరంగల్ జిల్లా గౌరవ సలహాదారులు కోడం శ్రీధర్, వడుప్సా వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు బిల్ల.రవి,జిల్లా అకాడమీ కన్వినర్ ఎమ్.రాజు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఏ.వెంకటేష్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు యం.రవి, సహాయకోశాధికారి కే. కవిత,



జిల్లా స్పోట్స్ కన్వినర్ యం. సతీష్, వరంగల్ జోన్ అధ్యక్షులు డి.సతీష్ మూర్తి, వరంగల్ జోన్ కార్యదర్శి కె. మోహన్, వరంగల్ జోన్ కోశాధికారి బి.చక్రపాణి, వి. గోవిందరాజులు, కే.రవి, వి.ప్రసాద్, వి.శ్రీనివాస్, కె.వేణుగోపాల్, కే.శ్రీను, డి.పవన్, ఆర్.భాస్కర్, ఆర్.రవి, వై.విధ్యాసాగర్, వై.రాజేందర్, ఎస్.సుధాకర్, కే.చంద్రారెడ్డి, ఎల్. రమేష్, బి.అనీల్, బి.గౌరీశంకర్, మొదలగు కరస్పాడెట్స్ తో పాటు 350మంది ప్రైమరీ టీచర్స్, 220మంది హైస్కూల్ టీచర్స్ ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేసారు.

# జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్న వరంగల్ నగర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు.

## కరాటే ప్రభాకర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కరాటే ప్రభాకర్ శనివారం జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తాను నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ కు ఎనలేని సేవలు అందించినప్పటికీ కాంగ్రెస్ తనను తగిన స్థాయిలో గుర్తించలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా జెండా మోసుకుంటూ పార్టీని పట్టుకొని ఉన్నానని కాంగ్రెస్ లో వలసవాదులకు ఇచ్చే ప్రాముఖ్యత కాంగ్రెస్ కార్యకర్తలు అసలైన కాంగ్రెస్ కార్యకర్తలకు ఇవ్వడం లేదని అందుకుగాను జనసేన పార్టీలో చేర్చునట్లు కరాటే ప్రభాకర్ తెలిపారు.



# కామారెడ్డి నూతన పి ఎ సి ఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సొసైటీ చైర్మన్‌గా నియమితులైన గూడెం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కి కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నివాసంలో కామారెడ్డి నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (గ్రాూజూ) చైర్మన్‌గా నియమితులైన గూడెం శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కామారెడ్డి పిఏసిఎస్ సొసైటీ చైర్మన్‌గా తనకు అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కి గూడెం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ గూడెం శ్రీనివాస్ రెడ్డి కి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, సహకార సంఘాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో, ముఖ్యంగా రైతుల ఆర్థిక పురోగతిలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పిఏసిఎస్ ద్వారా రైతులకు అవసరమైన సేవలు మరింత సమర్థవంతంగా అందేలా కృషి చేయాలని, రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. తనపై నమ్మకంతో పిఏసిఎస్ చైర్మన్ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపిన గూడెం శ్రీనివాస్ రెడ్డి కామారెడ్డి సొసైటీ పరిధిలోని రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సొసైటీ ద్వారా రైతులకు అందాల్సిన ప్రభుత్వ పథకాలు, రుణాలు, వ్యవసాయ సంబంధిత సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గూడెం శ్రీనివాస్ రెడ్డి కి పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభినందనలు తెలిపారు. సొసైటీ చైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి నియామకం పట్ల కామారెడ్డి మరియు కామారెడ్డి మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# ఆదివారహస్వామి జయంతోత్సవాలను విజయవంతం చేయండి..!

## - 23 నుంచి 26 వరకు ఉత్సవ వేడుకలు పూజలు..

## - 25న కళ్యాణ మహోత్సవం

**నీలగిరి వార్త:**

శ్రీ ఆది వరహాస్వామి జయంతి ఉత్సవాలకు భక్తులు భారీ ఎత్తున తరలిరావాలని ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలో స్వయంభూ శ్రీ ఆదివరాహస్వామి జయంతోత్సవాలను ఈనెల 23 నుంచి 26 వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఈవో కాంతారెడ్డి, ప్రధాన అర్చకులు వరప్రసాదాచార్యులు కోరారు. మండల కేంద్రంలోని ఆదివరాహ స్వామి క్షేతం వద్ద శనివారం స్వామి వారి జయంతోత్సవాలకు సంబందించిన కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు, కల్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. 23న విష్ణుసహస్రనామ పారాయణం, అంకురార్పణ, రక్షాబంధనం, మృత్సంగ్రహణం; 24న నిత్యాభిషేకం, గోపూజ, ఆదివరాహ హోమం చేపడతామన్నారు. 25న స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తామన్నారు. 26న జయంతి సందర్భంగా అష్టోత్తర శతనామావళి, 108 కలశాలతో అభిషేకం, పూర్ణాహుతి కార్యక్రమాలు ఉంటాయన్నారు. తెలంగాణతోపాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ఏర్పాట్లు చేస్తున్నామని.. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెకర్లు పిల్లి రాజు, తీగల రాజయ్య, గాజుల శ్రీనివాస్, కొంతం శ్రీనివాస్, పాల్గొన్నారు.



# ప్రజల భద్రత పెంచేందుకే తనిఖీలు





## - పట్టణంలోని మాణిక్ నగర్ లోవిస్తృత తనిఖీలు

**తాండూరు, ఆగస్టు 8 :**

ప్రజల భద్రత పెంచేందుకే తనిఖీలు నిర్వహించ్చినట్లు తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య తెలిపారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు తాండూర్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మాణిక్ నగర్ ,మున్సిపల్ క్వార్టర్స్ ప్రాంతాల్లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ డీఎస్పీతో పాటు తాండూర్ టౌన్ ఇన్స్పెక్టర్ పరమేశ్వర్, కరణ్ కోట్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డివిజన్ పోలీసు సిబ్బంది, ఏఆర్ పార్టీ సిబ్బంది పాల్గొని అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు , అక్రమ కార్యకలాపాలపై విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా ఇద్దరు అనుమానిత వ్యక్తులను తనిఖీ చేయడంతో పాటు, పాపిలాన్ పరికరాన్ని ఉపయోగించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 65 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలు మరియు 56 మద్యం బాటిళ్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాలకు సంబంధించిన పత్రాలు, రిజిస్ట్రేషన్ వివరాలు ,ఇతర రికార్డులను పరిశీలించిన అనంతరం, నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోనున్నారు. ఈ కార్యక్రమం లో తాండూర్ డిఎస్పీ యాదయ్య మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తాండూర్ పట్టణంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించాం అన్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. తనిఖీల్లో గుర్తించిన వాహనాల పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం అన్నారు. నేరాల నియంత్రణ, అక్రమ కార్యకలాపాలకు



అడ్డుకట్ట వేయడం, ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించడమే పోలీసుల ప్రధాన లక్ష్యం అన్నారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై సమాచారం అందించాలని కోరుతున్నట్లు తెలిపారు.

# పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో రైల్వే అభివృద్ధికి మరో కీలక అడుగు.

## డివిజన్ రైల్వే మెంబర్ అనుమాస శ్రీనివాస్.

నీలగిరి వార్త:



పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రైల్వే ప్రయాణికుల సమస్యల పరిష్కారం, రైల్వే అభివృద్ధికి సంబంధించి పలు కీలక డిమాండ్లతో రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్‌ను పెద్దపెల్లి డివిజన్ రైల్వే మెంబర్ అనుమాస శ్రీనివాస్ కలిసి మెమోరాండం అందజేశారు. రైల్ భవన్‌లో రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్‌ను కలిసి పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని రైల్వే స్టేషన్లలో పలు సూపర్‌ఫాస్ట్ రైళ్లకు నిలుపుదల కల్పించాలని కోరారు.ప్రత్యేకంగా రవీంద్రఖని, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమైన సూపర్‌ఫాస్ట్ రైళ్లకు హాల్ట్ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా రైల్వే ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఆర్‌ఓబీలు, అండర్‌బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని కోరారు. రైల్వే కార్మికుల పిల్లల విద్యా అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైల్వే స్కూల్ ఏర్పాటు చేయాలని కూడా రైల్వే బోర్డు చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు.పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో రైల్వే రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరాన్ని మెమోరాండంలో వివరించారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ సహకారం అందించడం ప్రాధాన్యత సంతరించుకుంది. నియోజకవర్గ రైల్వే అభివృద్ధి కోసం ఎంపీ గడ్డం వంశీకృష్ణ సహకారంతో కేంద్ర రైల్వే శాఖ దృష్టికి సమస్యలను తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో రైల్వే అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు మెరుగైన రైల్వే సౌకర్యాలు అందించాలని రైల్వే బోర్డు చైర్మన్‌ను కోరారు.

# జనసేన కరీంనగర్ పార్లమెంట్ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి: డా. బండారి రాజ్‌కుమార్

నీలగిరి వార్త:

కరీంనగర్‌లో ఈ నెల 9న నిర్వహించనున్న జనసేన పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఆత్మీయ సమావేశాన్ని ప్రతి జనసైనికుడు హాజరై విజయవంతం చేయాలని జనసేన నేత డా. బండారి రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కార్యక్రమ వివరాలను వెల్లడించారు. బొమ్మకల్‌లో నూతన జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి, అక్కడి నుంచి బైక్ ర్యాలీగా కోర్టు చౌరస్తాకు చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేయనున్నట్లు తెలిపారు. అనంతరం మార్కెట్‌లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి, వాసర గార్డెన్స్‌లో ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి జనసేన జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్ తల్లూరి, రాష్ట్ర ఇన్‌చార్జ్ నేమూరి శంకర్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్కే సాగర్ ముఖ్య అతిథులుగా హాజరై పార్టీకి దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. సమావేశంలో డా. కృష్ణప్రియ, కందుల రాజిరెడ్డి, కాసా రాజు, పెంటల మహేష్, చల్ల శివారెడ్డి, పైసా మోజేష్, చిట్టి ఉదయ్‌కుమార్ రెడ్డి, మొగిలిపాలెం రమేష్, పొన్నాల తిరుపతి, వేముల శిరీష, వీర్ల శ్రీనివాసరావు, పాతూరి వేణుగోపాల్ రెడ్డి, మహాదేవుని రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధ మహిళపై దాడి.. బంగారు ఆభరణాల దోపిడీ

## 24 గంటల్లో కేసు ఛేదించి నిందితుడి అరెస్ట్

నీలగిరి వార్త:

కరీంనగర్ శివాజీనగర్‌లో వృద్ధ మహిళపై దాడి చేసి బంగారు ఆభరణాలు దోచుకున్న కేసును కరీంనగర్ త్రీ టౌన్ పోలీసులు 24 గంటల్లో ఛేదించారు. కిసాన్‌నగర్‌కు చెందిన మునుగొండ మధుకర్ మధు (42)ను అరెస్ట్ చేశారు. ఆగస్టు 7న మాస్క్ ధరించి ఇంట్లోకి ప్రవేశించిన నిందితుడు వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసు, చెవికమ్మను బలవంతంగా దోచుకుని, ఆమె ప్రతిఘటించడంతో తలను గోడకు కొట్టి గాయపరిచాడు. దోచుకున్న ఆభరణాలను బజాజ్ ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టి రూ. 2.25 లక్షలు తన ఖాతాలో జమ చేసుకున్నట్లు పో వేగంగా ఛేదించిన త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ జి. తిరుమల, ఎస్ఐ బి. చేరాలు, పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.



# కృష్ణవేణి స్కూల్స్ ఖని, ఎన్టీపీసీ క్యాంపస్‌లలో ఘనంగా ఆషాఢ మాస బోనాల మహోత్సవం





నీలగిరి వార్త::

ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని కృష్ణవేణి స్కూల్స్ గోదావరిఖని, ఎన్టిపిసి క్యాంపస్‌లలో బోనాల మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్కూల్ కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్ రెడ్డి హాజరై శోభా యాత్ర నిర్వహించి అమ్మవారికి బోనాలు సమర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఆషాఢ మాసంలో నిర్వహించే బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని తెలిపారు. అమ్మవారిపై భక్తి, సంస్కృతి, ఆచార వ్యవహారాలను భావితరాలకు పరిచయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు మన పండుగల గొప్పతనాన్ని తెలుసుకొని వాటిని ఆచరించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు సమర్పించి, సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ ప్రిన్సిపాల్, ప్రిన్సిపాల్స్, పోషకులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులను స్కూల్ కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్ రెడ్డి అభినందించి, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# సురబి కాన్వెంట్ హైస్కూల్ లో గోరింటాకు బోనాల వేడుకలు






చొప్పదండి ని.వ గంగాధర మండలం ఆగష్టు 8, ప్రజా క్రాంతి

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలోని సురభి కాన్వెంట్ హై స్కూల్లో శనివారం గోరింటాకు, బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని గోరింటాకు పెట్టుకుంటూ సందడి చేశారు. బోనాలను తలపై ఎత్తుకుని భక్తిశ్రద్ధలతో ప్రదర్శనలు నిర్వహించారు.అబ్బాయిలు పోతరాజు, పులి వేషధారణలో చేసిన జానపద నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ పాటలు, నృత్యాలతో విద్యార్థులు అలరించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ చిప్ప వీరేశం, డైరెక్టర్ చిప్ప వీర నర్సయ్య మాట్లాడుతూ, ఆధునిక విద్యతో పాటు విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించ డం తమ బాధ్యత అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు చిన్నారుల్లో మన సంప్రదా యాల పట్ల గౌరవం, అభిమానం పెంపొందిస్తాయని తెలిపారు .కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అనుమతులు లేని గడ్డి మందులు, క్రిమిసంహారక మందుల విక్రయాలపై ఉక్కుపాదం మోపాలి

**ప్రిస్క్రిప్షన్, నిబంధనలు లేకుండా జరుగుతున్న విక్రయాలను అరికట్టాలి**

**ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి"**

**మాజీ జడ్పీటీసీ పాల్వంచ. దుర్గ**

నీలగిరి వార్త:

అనుమతులు, చెల్లుబాటు అయ్యే లైసెన్సులు లేకుండా గడ్డి మందులు, ఇతర క్రిమిసంహారక మందులను విచ్చలవిడిగా విక్రయిస్తున్న వారిపై వ్యవసాయ శాఖ, పోలీసు, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ డిమాండ్ చేశారు. శనివారం మండ ల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.పినపాక నియోజకవర్గ పరిధిలోని పలు మండల కేంద్రాలలోని ఎరువుల దుకా ణాలు, ఫెర్టిలైజర్స్ విక్రయ కేంద్రాలు చట్టంలో నిర్దేశించిన నిబంధనలను పూర్తిగా పాటించకుండా గడ్డి మందులు, ఇతర ప్రాణాంతక క్రిమిసంహారక మందు లను ఎలాంటి నియంత్రణ లేకుండా విక్రయిస్తున్నాయనే ఆరోపణలు వస్తున్నాయని ఆమె అన్నారు. ఇటువంటి నిర్లక్ష్య ధోరణి ప్రజల భద్రతకు ముప్పుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇటీవలి కాలంలో మనస్తాపానికి గురైన కొందరు యువకులు, ఇతర వ్యక్తులు గడ్డి మందులు, క్రిమిసంహారక మందులను సేవించి ప్రాణాలు కోల్పోతున్న విషాద సంఘటనలు తరచూ చోటుచేసుకుంటు న్నాయని దుర్గ పేర్కొన్నారు. ఇలాంటి ప్రాణాంతక రసాయనాలు ఎలాంటి ప్రిస్క్రిప్షన్, నిబంధనలు, లేకుండా జరు గుతున్న విక్రయాలను అరికట్టాలన్నారు.

రాష్ట్రా ప్రభుత్వం ఇటీవలి ప్రవేశపెట్టిన యూరియా యాప్ తరహాలో పక్కా పట్టాదారు పాసు పుస్తకం ఽలు ప్రత్యేక దృష్టి కేంద్రికరించాలని డిమాండ్ చేశారు. అనేక ఫెర్టిలైజర్స్ దుఉండటం అనేక కుటుంబాలలో ొనలు వ్యక్తమవుతున్నాయన్నారు. అందువల్ల వీటి విక్రయాలపై కఠిన నియం త్రణ అవసరమని ఆమె అభిప్రాయప డ్డారు.



లైసెన్స్ నిబంధనలు ఉల్లంఘించి, వ్యవసాయ రసాయనాలను విక్రయించే దుకాణాలపై కేసులు నమోదు చేసి, అవసరమైతే లైసెన్సులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి విక్రయ కేంద్రం లో లైసెన్స్‌ను స్పష్టంగా ప్రదర్శించడంతో పాటు, నిబంధనల ప్రకారం విక్రయాల రికార్డులు తప్పనిసరిగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికా రులు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అక్రమ విక్రయాలను అరిక ట్టాలని, ప్రజల ప్రాణాల కంటే వ్యాపార లాభాలను ముఖ్యంగా చూసే వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పాల్వంచ దుర్గ డిమాండ్ చేశారు. రైతులు, ప్రజలు కూడా లైసెన్స్ కలిగిన దుకాణాల నుంచే బిల్లు తీసుకుని మందులు కొనుగోలు చేయాల ని, అనుమానాస్పద విక్రయాల గురించి వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# విద్యుత్ నగర్ లో భారీ చోరీ

**కామారెడ్డి ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్**

కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి పరిధిలోని విద్యుత్ నగర్ కాలనీలో భారీ చోరీ జరిగిన సంఘటన శనివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. బాదితులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లారు ఇంటికి అమర్చిన సీసీ కెమెరాలు ధ్వంసం చేశారు. విద్యుత్ నగర్ కు చెందిన సురేష్ లైన్ ఇన్ స్పెక్టర్ గా అతని భార్య లావణ్య ప్రభుత్వ టీచర్ గా పని చేసుకుంటూ విద్యుత్ నగర్ లో నివాసం ఉంటున్నారు. కాగా వారి ఇంట్లో భారీ చోరీ జరిగినట్లు తెలిపారు. బీరువాలో ఇంట్లో దాచిన 16 తులాల బంగారం, 30 తులాల వెండి, 90 వేల రూపాయల నగదును గుర్తు తెలియని దుండగులు అపహరించుకుపోయారని బాదితులు తెలిపారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు బాదితులు బోరున విలపించారు. దుండగులను పట్టుకొని తమ సొత్తు తిరిగి దక్కేలా చూడాలని కోరారు. బాధితులు ఈ మేరకు దేవునిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని పోలీసులు సిసిఎస్ టీం వచ్చి పరిశీలించారు, వేలిముద్రలు సేకరించారు.







# రహదారి పై నిలిచిన నీటి కుంటలో కుర్చోని నిరసన తెలిపిన వార్డు కౌన్సిలర్





46 47వ వార్డు కౌన్సిలర్ గెరిగంటి

స్వప్న - లక్ష్మినారాయణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో రాత్రి కురిసిన వర్షానికి జిల్లా కేంద్రంలోని కామారెడ్డి – కరీంనగర్ జాతీయ రహదారి అయిన స్టేషన్ రోడ్డు లోని పోలీస్ స్టేషన్ ముందు వరద నీరు ఎటు వైపు కుడా వెళ్లకుండా ఒక ప్రదాన రహదారి ఒక కుంటను, ఒక చెరువును తలపిస్తు రహదారి వెళ్లే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇట్టి వరద నీటి కుంట వల్లన ప్రమాదాలకు గురవుతున్నారు. ఇట్టి నీటి కుంటతో ట్రాఫిక్ జామ్ అయి వాహనదారులు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఇదే దారిలో ఉంది రోగులు, క్షతగాత్రులు ఎమర్జెన్సీ సమయంలో 108 వాహనం మరియు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ఇతర వాహనాలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, విలువైన ప్రాణాలు సైతం గాల్లో కలిసిపోతున్నాయి.కామారెడ్డి – కరీంనగర్ ప్రదాన రహదారి ఇది ఒక్కటే కావున సమస్యను తోందరగా యుద్ధప్రాతిపదికన పరిష్కరించడానికి అదికారులు చర్యలు తీసుకోవాలి. అధికారులు ఇట్టి సమస్యను పరిష్కరించకుంటే అక్కడే దీక్ష చేపడతానని పేర్కొన్నాడు.

# యాదవ భవనాల నిర్మాణం – బండి సదానందం.

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

అఖిల భారత యాదవ మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బండి సదానందం యాదవ్ ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సదానందం యాదవ్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో మండల, మున్సిపాలిటీ స్థాయిలో నూతన అధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. గతంలో ఎన్నుకున్న కమిటీల జాబితాను పునఃపరిశీలన చేసిన పిదప రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాలకు అనుగుణంగా త్వరలో కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలో ఉన్నటువంటి యాదవులు అందరు గమనించాలని మునుముందు రోజుల్లో యాదవుల హక్కుల కోసం, యాదవుల సమస్యల పరిష్కారం కోసం మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ సలహా సూచనలతో ముందుకు సాగుతామని అన్నారు. జిల్లాలోని యాదవ భవనాల నిర్మాణం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. యాదవ బాధితులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యూత్ గంగాధర్ యాదవ్, అల్లంల పావన్న యాదవ్, అల్లంల నాగన్న యాదవ్, బొంతల మల్లేష్ యాదవ్, సిలివెరీ గోపాల్, కత్తెర్ల సంజీవ్, సందనవేణి సంజీవ్ యాదవ్, రేణి సత్తన్న, అమరగాని ఐలయ్య, పిండి ఐలయ్య, కోట రాజన్న, మద్దూరి రాములు తదితరులు పాల్గొన్నారు.




# షబ్బీర్ అలీ గెస్ట్ హౌస్ కాంపౌండ్ కూల్చివేత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

నార్సింగి మండలం జాప్తి శివనూరు గ్రామంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి చెందిన ఫార్మ్ హౌస్? ప్రహరీపై ఆ గ్రామస్థులు దాడి చేశారు. తమ పంట పొలాలకు వెళ్లకుండా దారిలో ఫార్మ్ హౌస్ ప్రహరీని కట్టారని ఆరోపిస్తూ గ్రామస్థులు కాంపౌండ్ గోడను కూల్చివేశారు.ఈ విషయాన్ని పలుమార్లు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లినప్పటికి స్పందించలేదని గ్రామస్థులు ఆరోపించారు. తమ పొలాల్లోకి వెళ్లే దారి లేక, షబ్బీర్ అలీ నుంచి స్పందన రాకపోవడంతో కాంపౌండ్ కూల్చేయడం జరిగిందని గ్రామస్థులు పేర్కొన్నారు. ఇకనైనా తమ పొలాల్లోకి దారి ఇవ్వకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ ఘటన పొలిటికల్ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఇటీవల వరుస వివాదాలు షబ్బీర్ అలీని చుట్టుముడుతుండగా తాజాగా ఈ ఘటన ఎటువైపు దారి తీస్తుందోనన్న చర్చ సాగుతోంది. అయితే కాంపౌండ్ కూల్చివేసిన ఘటనపై ఇప్పటి వరకు షబ్బీర్ అలీ స్పందించలేదు. దీనిపై ఆయన ఎలా స్పందిస్తారనే దానిపై ఉత్కంఠ నెలకొంది.



# ఆది యోధులు ఆదివాసీలు..

## సాయుధ పోరు తెచ్చిన సంస్కరణలు..



నాడు దేశాన్ని ఆక్రమించిన ఆంగ్లేయుల పై పోరాటం చేసి ప్రాణ త్యాగాలు చేసినవారిలో ఆదివాసీలు మొదటి స్థానంలో ఉంటారు. ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో వీర్ నారాయణ సింగ్, రాంజీ గోండ్, వీర్ బాబురావు షెడ్మాకే, బిర్సా ముండా, గుండధర్, శ్రీకాకుళం చెన్నమ్మ, అల్లూరి సీతారామరాజు, కొమరం భీం ఇంకా అనేకమంది హక్కుల కోసం మొదలైన వారి పోరాటాలు మహోన్నతమైన వ్యక్తులుగా ఎదిగి మనకు స్వేచ్ఛ వాయువులను అందించారు. వందల సంవత్సరాలు గడుస్తున్న నేటికి తమ హక్కుల కోసం పోరాటాలు చేస్తున్న ఈ ఆదివాసులు మూలవాసులు పూర్వం రారాజులు అని చెప్పేందుకు సాక్ష్యంగా నిలుస్తుంది మాణిక్ ఘడ్, చంద్రాపూర్ మహల్ ప్రస్తుతం చంద్రాపూర్ జిల్లా కారాగారం. గోండు రాజులు కట్టిన కోటలు చూస్తే ఆదివాసులు ఏ ఇతర రాజులకన్న తీసిపోని విధంగా ఉండేవారని తెలుస్తుంది. నైజాం సంస్థానం ఏర్పడినప్పుడు గోండు పాలకులు నిజాం సార్వభౌమాధికారాన్ని అంగీకరించి సామంతులుగా ఉండాల్సి వచ్చిన సందర్భంలో గోండుల రాచరికం పోయి భూస్వామ్య వ్యవస్థ నెలకొంది. అలా భూస్వామ్య వ్యవస్థలో 1940లో ఒకప్పటి జనగాం ప్రస్తుత ఆసిఫాబాద్ జిల్లాలో భూముల కబ్జాలతో ఆదివాసీల తిరుగుబాటుతో 1944 ఆదివాసి ప్రాంతాలు నెలకొని ఉన్న పరిస్థితిని చూసి నిజాం ప్రభుత్వం ఆదివాసి పునరావాస పథకాన్ని ప్రవేశపెట్టింది. ఆదివాసులకు పట్టాలు ఇచ్చి స్థిర నివాసాలు ఏర్పరచుకునేందుకు నిజాం కొత్త విధానం ఎంతో దోహదం చేసింది. నిజాం ప్రభుత్వం తీసుకున్న చాలా సాహసోపేతమైన ఈ నిర్ణయంతో పునరావాస పథకం కింద 1944లో ఆదివాసులకు పట్టాలు ఇచ్చి గణనీయమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 1945 నాటికి 3,144 మంది ఆదివాసులకు 46 వేల ఎకరాల భూమి పట్టాలు పంపిణీ చేశారు. 1949లో 11000 మంది ఆదివాసులకు 1,60,000 ఎకరాల భూమి పంచి చిట్టాచివరికు ఆదివాసి జనాభాలో 85శాతం మంది పట్టా భూమి పొందారు. అదిలాబాద్ జిల్లాలో ఆదివాసుల కోసం నిజాం ప్రభువు ప్రవేశపెట్టిన సంస్కరణలు ఆదివాసీలలో కొత్త బలాన్ని, కొత్త చైతన్యాన్ని, ఆశను చిగురించేలా చేసిందని చెప్పేందుకు 1940లో పోలీసులకు ఆదివాసులకు మధ్య ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన ఘర్షణ నిదర్శనం. దురదృష్టవశాత్తు నాడు జరిగిన ఘర్షణలో కొమరం భీమ్ సహా మరో పది మంది గొండ్లు ప్రాణాలు కోల్పోయారు. తమ మానాన తాము బ్రతికే గోండులలో ఉండే తిరగబడే ధోరణి ఈ సంస్కరణలను సాధించుకుంది. 1943లో ఆదివాసులు సంక్షేమం కోసం నిజాం ప్రభుత్వం సంస్కరణలకు అంకురార్పణ చేసిన సందర్భంగా మొదట గోండ్లలో కొంతమందిని ఎంపిక చేసి వారిని ప్రాథమిక ఉపాధ్యాయులుగా తయారు చేసేందుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించింది. గొండ్ల కోసం ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేయడంతో పాటుగా అదిలాబాద్ ప్రాంత ఆదివాసుల పరిస్థితులను పర్యవేక్షణ చేసేందుకు ప్రత్యేక అధికారిని నియమించింది. భూమిలేని గొండ్లు, కొలం తెగలకు భూమిని పంచి పెట్టాలని, వంశపారంపర్య వస్తున్న భూమిని వారు సాగు చేసుకోవడం తప్ప మరో ఆధారం లేకపోయింది. వారిలో తెలియని తనం అమాయకత్వం వల్లే ఏవో ఒక సాకు చెప్పి గిరిజనేతురులు ఆదివాసిలను వాళ్ళ భూముల నుంచి వెళ్లగొట్టి భూములు కబ్జా చేసుకోవడం అందుకు ప్రభుత్వ ఉద్యోగాలు సహకారం అందించడం పరంపరల సాగింది. నిజాం ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలు, చర్యల వల్ల 1946 నాటికి అదిలాబాద్ జిల్లాలోని ఆదివాసి ప్రాంతాల్లో కొంత మార్పు రావడం ఆరంభమైంది. 1359 ఫస్లీ 1949 అనే కొత్త చట్టాన్ని అమలు చేసి అదిలాబాద్, ఉట్నూర్, వరంగల్, ఇల్లందు, పాల్వంచ తాలూకాలలో గుర్తించిన ప్రాంతాల్లో 55 అత్యంత ప్రధానమైన నిబంధనలు అమలు చేశారు. హైదరాబాద్ సంస్థానం విభజన తర్వాత అప్పటి తెలంగాణ జిల్లాలను 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విలీనం చేసిన తర్వాత కూడా 1949లో హైదరాబాద్ సంస్థానం చేసిన ఆదివాసి ప్రాంత నియంత్రణ చట్టం 1956 వరకు కూడా అమల్లో ఉంది. 1952లో అమల్లోకి వచ్చిన పలు పంచవర్ష ప్రణాళికలో ఆదివాసి ప్రాంతాలను అభివృద్ధి ట్రైబల్ డెవలప్మెంట్ బ్లాక్ గా మార్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 24 ప్రాంతాలను ఆదివాసి ప్రాంతాలుగా ప్రకటించింది. దురదృష్టవశాత్తు హైదరాబాద్ సంస్థానం చేసిన 1949లో చట్టాన్ని 1963లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రద్దు చేసి షెడ్యూల్ ప్రాంతాల బదిలీ నియంత్ర చట్టాన్ని 1959లో అమలు చేసింది. ఆదివాసి భూ తగాదాలకు సంబంధించి సివిల్ కోర్టులు ఎట్టి పరిస్థితులలో జోక్యం చేసుకోవడానికి వీలు లేదని అప్పటివరకు ఉన్న 55 నిబంధనల్లో ఉన్న క్లాజు తుంగలో తొక్కి తిరిగి మళ్ళీ పాత పరిస్థితే మొదలైంది. ఆదివాసి భూ సమస్యలను ఆదివాసి ఇతరులు సివిల్ కోర్టులో అప్పీల్ చేసుకునే వీలు ఉండే అవకాశాలను కల్పించడం వల్ల ఆదివాసుల భూములు చాలా మొత్తంలో ఆదివాసి ఇతరులు చేతుల్లోకి బదిలీ అయ్యాయని చెప్పేందుకు అదిలాబాద్ జిల్లా అద్దం పడుతుంది. 1960లో శ్రీకాకుళం జిల్లాలో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా చెలరేగిన నిరసనలు సాయుధ రూపం దాల్చింది. ఆదివాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ విప్లవోద్యమం నక్సలైట్ ఉద్యమంగా మరి పరాయి పరమైపోయిన దోపిడీకి, అక్రమాలకు, వ్యతిరేకంగా ఆదివాసుల ఆగ్రహ ప్రకటనగా మారడంతో ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. మరోవైపు ఈ అల్లర్లను అణచివేస్తూనే ఆదివాసి సంక్షేమ కార్యక్రమాల కోసం కోట్లాది రూపాయలను ప్రభుత్వం వెచ్చించడం వల్ల 1979 నాటికి ప్రభుత్వం తిరిగి ఆదివాసుల నమ్మకాన్ని గెలుచుకుంది. షెడ్యూల్ ప్రాంతాల బదిలీ నియంత్రణ 1959 చట్టాన్నికి చేసిన 1970 / 1971 సవరణ చట్టాలు ఆదివాసి ఇతరుల చేతుల్లో చితికిపోయిన ఆదివాసులకు కొంత ఊరట కలిగించి, ఆదివాసి భూముల్లో అన్ని రకాల బదిలీలను నిషేధించింది. ఆదివాసుల నుంచి ఆదివాసి ఇతరులకే కాకుండా ఆదివాసి ఇతరుల మధ్య జరిగే భూ బదిలీలను ఈ చట్టాలు నిషేధించాయి. ఈ చట్టాల వల్ల ఆదివాసి ప్రాంతాల్లో ఇతరులు ఎవ్వరైనా అక్రమంగా భూమిని ఆక్రమించుకున్నట్టు నిర్ధారణ అయితే ఆ భూములను తిరిగి సంబంధిత ఆదివాసులకు అప్పగించడం లేదా ప్రభుత్వం తీసుకునేందుకు వీలు కలిగించింది. 1943 నుండి 1960 వరకు ఏ ఇబ్బంది లేకుండా సాగిన ఆదివాసి జీవితం తర్వాత వారిని భూమిలేని నిరుపేదలుగా మిగిల్చింది. గిరిజన ప్రాంతాల్లో మొదలైన ఆదివాసి ఇతరుల ప్రవేశం 1965 నుండి 1980 వరకు కూడా వలసల ప్రవాహం ఆగకపోవడంతో ఫలితంగా అడవి విపరీతంగా క్షీణించి పచ్చదనం నల్లపూస అయిపోయింది. 1961లో 91% శాతం ఉన్న ఆదివాసుల జనాభా 1971 కల్లా 65.52 శాతానికి తగ్గి తర్వాత కాలంలో ఈ సంఖ్య మరింత తగ్గుతూ వచ్చింది. 1960 తర్వాత భూ సమస్యలు ఎంతగా పెరిగాయంటే 1976 నుండి 1979 వరకు ఉట్నూర్ లో సుమారు 4000 కేసులు నమోదు కావడం జరిగితే అందులో 1650 కేసులు తీర్పులో 14000 ఎకరాల భూమి ఆదివాసిలు పొందారు. ఇందులో ఆదివాసి ఇతరులు అఫీలు చేసుకోగా తీర్పు నిలిపివేశారు ఇట్లా తీర్పు నిలిపివేసిన కేసుల్లో 1984 కల్లా పరిష్కారం లేకుండా మిగిలిపోయిన 1600 కేసులకు సంబంధించి 12000 ఎకరాల భూమి అలాగే వివాదాస్పందంగా ఉండిపోయింది. మొదటి తొమ్మిది నెలల్లో ప్రత్యేక డిప్యూటీ డిప్యూటీ కలెక్టర్ 450 ఎకరాలకు సంబంధించిన 54 కేసులను మాత్రమే పరిష్కరించడం, ఈ కేసులన్నీ ఆదివాసి పక్షంలో తీర్పు చెప్పినవి. ఇంద్రవెల్లి ఘటన తర్వాత అప్రమత్తమైన ప్రభుత్వాలు గిరిజనుల యోగక్షేమాల పై ప్రత్యేక దృష్టి పెట్టిన నేపథ్యంలో ఎందోరో గిరిజనులు విద్యావంతులు, అధికారులుగా, రాజకీయ నాయకులుగా ఎదిగి తమ హక్కుల కోసం, తమ అస్థిత్వం కోసం, తమ మనుగడ కోసం నేటికి పోరాటాలు చేస్తూనే ఉన్నారంటే అర్థం చేసుకోవచ్చు ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీల సమస్యలు ఏ స్థాయిలో ఉన్నాయో...

# శతచండీ యాగంతో ఇందూరు పావనం





## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

ఇందూరు: శత చండీయాగంతో ఇందూరు పావనమైందని, లోక కళ్యాణార్థం యాగం చేయడం అద్భుతమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. మర్చంట్ అసోసియేషన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, ఉమామహేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని మార్కెట్ యార్డులో నిర్వహించిన శత చండీయాగం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ యాగంతో ఎల్ నినో పరిస్థితులను అధిగమించి మంచి వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ మూడు రోజుల యాగం ఫలితం మొదటి రోజే చూశామని సమృద్ధిగా వర్షం కురిసిందని గుర్తు చేశారు. రైతు బాగుంటే అందరూ బాగుంటారని, దేశం బాగుంటుందన్నారు. హిందూ ధర్మంలో మాత్రమే “సర్వే జన సుఖినో భవంతు” అని అంటారని, అందరికోసం వేడుకోవడం జరుగుతుందన్నారు. ప్రధానంగా యాగం నిర్వహణకు కృషి చేసిన అన్ని సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మర్చంట్ అసోసియేషన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, ఉమామహేశ్వర ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు తప్పనిసరి: డా. వి. నరేందర్ రెడ్డి

నీలగిరి వార్త:

విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో అవసరమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు.కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన విద్యార్థుల అభినందన సభలో ఆయన మాట్లాడారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో ప్రతిభ పెరగడంతో పాటు ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుందని తెలిపారు. హైదరాబాద్ త్యాగరాయ గానసభలో 12 గంటల పాటు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం పొందిన ఎం. స్నేహిత (9వ తరగతి), అదిత్రీ (3వ తరగతి)లను అభినందించారు. విజేతలకు పుష్పగుచ్ఛాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రైతాంగ ప్రయోజనాలను కాపాడేందుకు సమిష్టిగా కృషి చేద్దాం







## జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశంలో ప్రభుత్వ సలహాదారు పోచారం, ఎమ్మెల్యేలు

## నిజామాబాద్ కలెక్టర్ భవేష్ మిశ్రా అధ్యక్షతన కొనసాగిన సమావేశం

## వర్చువల్ ద్వారా పాల్గొన్న కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

నీలగిరి వార్త:

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా రైతాంగం ప్రయోజనాలను కాపాడడమే పరమావధిగా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సమిష్టిగా కృషి చేద్దామని శాసన సభ్యులు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో శనివారం నిజామాబాద్ కలెక్టర్ భవేష్ మిశ్రా అధ్యక్షతన జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశం జరిగింది. ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్నారు. ఉమ్మడి జిల్లాలోని నిజాంసాగర్, శ్రీరాంసాగర్, సింగూరు, కౌలాస్ నాలా, పోచారం, రామడుగు తదితర జలాశయాలలో నీటి నిల్వల స్థితిగతులు, ఆయకట్టు పంటలకుఅవగాహన కల్పించడం తదితర అంశాలపై చర్చించారు. ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, వివిధ జలాశయాల ద్వారా యాసంగి పంటలకు సాగు నీటిని అందించేందుకు వీలుగా ప్రతీ సంవత్సరం రబీ సీజన్ సమయంలో జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశాలు జరిగేవని గుర్తు చేశారు. అయితే ఈసారి ఎల్ నినో ప్రభావం వల్ల రైతులు నష్టపోకుండా తగిన చర్యలు తీసుకునేందుకు వీలుగా ప్రభుత్వ సూచనల మేరకు ఖరీఫ్ సీజన్ సమయంలోనే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఎల్ నినో ప్రభావం వల్ల మునుముందు వర్షాలు తక్కువగా కురిసే అవకాశాలు ఉన్నందున, వరి పంట విత్తుకున్న రైతులు నష్టపోకుండా అధికారులు చొరవ చూపాలన్నారు. ఇంకా పంట వేసుకోని రైతులు ఆరుతడి పంటలు, కూరగాయలు, ఆయిల్ పామ్ సాగు చేసేలా రైతు వేదికల ద్వారా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుతం నారు ముదిరిపోయినందున వరి నాట్లు వేసే సమయం మించిపోయిందని, ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడమే మేలు చేకూరుస్తుందని అన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, నీటి పారుదల, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ, క్షేత్రస్థాయిలో రైతులకు అవసరమైన తోడ్పాటును అందించాలని హితవు పలికారు. నిజామాబాద్ కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ, ఇటీవల తుపాను ప్రభావంతో కొంతవరకు వర్షాలు కురిసినప్పటికీ, ఎల్ నినో కారణంగా ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నందున అందుబాటులో ఉన్న నీటి వనరులను ఎంతో జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇప్పటికే జిల్లాలో 3.96 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి పంట వేసుకున్నారని, కమాండ్, నాన్ కమాండ్ ఏరియాలలో ఇంకనూ 45 వేల ఎకరాల విస్తీర్ణంలో పరికి బదులుగా జ శ్రేయస్కరం అయినందున వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. 80 టీ.ఎం.సీల ఏడాది తరహాలోనే ఈసారి కూడా ప్రస్తుత సమయానికి 40 టీ.ఎం.సీల నీరు నిలువ ఉందన్నారు. అయితే ఈ రిజర్వాయర్ ద్వారా ఆయకట్టు పంటలకు ఏ మేరకు సాగునీటిని విడుదల చేయాలన్నది ఈ నెలాఖరు (ఆగస్టు చివరి వారం)లో రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న శివం కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారని తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టు కింద నిజామాబాద్ జిల్లాలో లక్షా 15 వేల ఆయకట్టు విస్తీర్ణం ఉందని, ఈ జలాశయంలో ప్రస్తుతం 10.78 టీ.ఎం.సీల నీరు నిలువ ఉన్నందున ఆయకట్టుకు మూడు నుండి నాలుగు తడులు సాగు నీటిని అందించేందుకు అవకాశం ఉందన్నారు. రైతులు వేసుకున్న వరి పంటను పరిరక్షించేలా, ఇంకనూ పంటలు విత్తుకోని భూములలో ఆరుతడి పంటలు, కూరగాయలు, ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా రైతులను ప్రోత్సహించేందుకు వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్ జిల్లాల తాగునీటి అవసరాలకు ఉపయోగపడుతున్న సింగూర్ రిజర్వాయర్‌కు మరమ్మతులు చేపడుతున్న కారణంగా సామర్థ్యం మేరకు నీటిని నిలువ ఉంచే పరిస్థితి లేదని, ప్రస్తుతం నిలువ ఉన్న 4.140 టీ.ఎం.సీల నీటిని తాగునీటి సరఫరాకే వినియోగించాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇది 60 నుండి 90 రోజులకే సరిపోతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని వర్షాలు కురిసినట్లయితే మరో 4 టీ.ఎం.సీల వరకు వరద జలాలను సింగూర్ లో నిలువ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. తద్వారా పై మూడు జిల్లాలకు వచ్చే ఐదారు నెలల వరకు తాగునీటి సరఫరాకు ఇబ్బంది ఉండదని సూచించారు. భూగర్భ జలాలు గణనీయంగా వృద్ధి చెందేలా జిల్లాలో జలసిరి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతున్నామని తెలిపారు. కాగా, కామారెడ్డి జిల్లాలోని కౌలాస్ నాల, పోచారం ప్రాజెక్టులు పూర్తిస్థాయి నీటి మట్టాన్ని సంతరించుకున్నాయని, నిర్దేశిత ఆయకట్టుకు సాగు నీటిని అందించవచ్చని అన్నారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న నీటి వనరులను ఎంతో జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడ కూడా చెరువులకు గండ్లు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. బోరుబావులపై ఆధారపడి అత్యధిక మంది రైతులు పంటలు సాగు చేస్తున్నందున భూగర్భ జలాలు వృద్ధి చెందేలా వాటర్ షెడ్ కార్యక్రమాలను విరివిగా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ, నిజాంసాగర్ చివరి ఆయకట్టు ప్రాంతంగా ఉన్న ఆర్మూర్ నియోజకవర్గానికి కాలువలు సక్రమంగా లేక సాగర్ జలాలు అందడం లేదని అన్నారు. కేవలం గుత్ప ఎత్తిపోతల పథకం ద్వారా 40వేల ఎకరాలకు సాగు నీరు అందుతోందని తెలిపారు. దీనివల్ల అనేకమంది బతుకుదెరువు కోసం గల్ఫ్‌కు వలస వెళ్ళారని, ప్రస్తుతం సాగునీటిని అందించకపోతే మరింత మంది గల్ఫ్ బాట పట్టే ప్రమాదం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆర్మూర్, ఆలూర్, నందిపేట తదితర మండలాల లోని ఆయకట్టుకు ఎత్తిపోతల ద్వారానైనా సాగు నీటిని అందించాలని కోరారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ, ఎల్ నినో పరిస్థితులను సవాల్ గా స్వీకరిస్తూ, అన్ని వర్గాల వారిని దీని ప్రభావం బారి నుండి కాపాడేలా అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని సూచించారు. తుపాను ప్రభావం వల్ల ఇటీవల కురిసిన వర్షాలు కొంత ఉపశమనం కలిగించాయని, అందుబాటులోకి వచ్చిన నీటి వనరులను వృధా కాకుండా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, అదనపు కలెక్టర్ వి.భుజంగ రావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, వ్యవసాయ, ఉద్యానవన తదితర శాఖల అధికారులు పాల్గొన్నా రు.నిజామాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారి గారిచే జారీ చేయనైనది

# రొంపి కుంటలో చేనేత దినోత్సవం.

నీలగిరి వార్త:

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కమాన్‌పూర్ మండల పద్మశాలి సేవా సంఘం మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కుందారపు బాపు నేత ఆధ్వర్యంలో “ఆత్మీయ సన్మాన కార్యక్రమం” శుక్రవారం రాత్రి రొంపికుంటలోని పద్మశాలి భవనంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పెద్దపెల్లి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల రామ్మూర్తి పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా హాజరైన ఇటీవల నూతనంగా ఎన్నికైన మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, రామగుండం కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి, శ్రీ ఆదివరాహ స్వామి దేవస్థానం డైరెక్టర్ కుందారపు శంకర్ లను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా 2025-26 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో 500 మార్కులకు పైగా సాధించి ఉమ్మడి కమాన్‌పూర్ మండలంలోని రొంపికుంట, నాగారం, గొల్లపల్లి, సిద్ధిపల్లి, జూలపల్లి, కల్వచర్ల, నాగెపల్లి గ్రామాలకు చెందిన పద్నాలుగు మంది పద్మశాలి విద్యార్థులను వారి తల్లిదండ్రులతో కలిపి శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. కల్వచర్లకు చెందిన వేముల చరత్ చంద్ర 576 మార్కులతో అత్యధిక మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. అదేవిధంగా వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన పద్మశాలి కుల బంధువులను కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు న్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. గత ఏడు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా చేనేత దినోత్సవాన్ని నిర్వహిస్తూ విద్యార్థుల ప్రతిభను గుర్తిస్తున్న కుందారపు బాపు సేవలను అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కొలిపాక సత్తయ్య, సాయిరి మహేందర్, డివిజన్ ఉపాధ్యక్షులు భీముని వెంకటస్వామి, మాజీ సర్పంచి/మాజీ జడ్పీటీసీ ఎల్లే రామ్మూర్తి, రామగిరి కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు బండారి సదానందం, జర్నలిస్ట్ మాటేటి కుమార్, జిల్లా పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు కూచన మల్లయ్య మహర్షి ఓదెల పద్మశాలి మండల అధ్యక్షులు పర్ష రమేష్, సిద్ది పల్లె సర్పంచ్ శ్రీమతి బంగారు కళ్యాణి మహేష్, చిన్న ఓదాల సర్పంచ్ నాగుల రాజయ్య, మాజీ కౌన్సిలర్ ములుకుంట్ల కృష్ణస్వామి, మాజీ సర్పంచులు రామ్ రాజశేఖర్, సింగిల్ విండో డైరెక్టర్ గుండేటి శ్రీమూర్తి, వార్డు సభ్యులు కొండి అనిల్, కనుకుంట్ల రాజేందర్, మానాల ప్రభాకర్, వేముల వెంకటేశం, మెరుగు శ్రీనివాస్, తదితర నాయకులు మరియు పెద్దఎత్తున కుల బంధువులు పాల్గొన్నారు.



# అడవి కుందేలు హతం.. నలుగురు అరెస్ట్

## కొత్తపల్లిలో వేట..తంగళ్లపల్లికి తరలింపు

## సమాచారం మేరకు ఇంట్లో సోదాలు.. మృత కుందేలు స్వాధీనం

నీలగిరి వార్త:

అడవి కుందేలును హతమార్చిన ఘటనపై అటవీశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. తాండూర్ మండలం తంగళ్లపల్లి గ్రామంలో అందిన సమాచారం మేరకు మండిగ శ్రీకాంత్ ఇంట్లో అటవీ అధికారులు సోదాలు నిర్వహించగా మృతిచెందిన అడవి కుందేలు లభ్యమైంది.అనంతరం శ్రీకాంత్‌ను విచారించగా.. కొత్తపల్లి గ్రామంలో టెకం రమేష్, బండి కార్తీక్, దూల రాకేష్‌తో కలిసి అడవి కుందేలును హతమార్చి తంగళ్లపల్లికి తీసుకువచ్చినట్లు అధికారుల విచారణలో వెల్లడైనట్లు తెలిపారు.దీంతో నలుగురిని అదుపులోకి తీసుకున్న అటవీ అధికారులు కేసు నమోదు చేసి, తదుపరి విచారణ నిమిత్తం బెల్లంపల్లి రేంజ్ కార్యాలయానికి తరలించారు.ఈ దాడిలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కే. గౌరీ శంకర్, ఫారెస్ట్ బీట్ అధికారులు ఎం. రాజమణి, టీ. గోపికృష్ణ పాల్గొన్నారు.



## రామాయణ తొలుత విదేశాల్లో విడుదల

రామాయణం ఇతిహాసం ఆధారంగా తెరకెక్కుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణ' ప్రపంచవ్యాప్త విడుదలపై నిర్మాత నమిత్ మల్హోత్రా కీలక ప్రకటన చేశారు. ఈ సినిమాను అంతర్జాతీయ మార్కెట్‌లో ముందుగా.. ఆ తర్వాత భారత్‌లో విడుదల చేసేలా వినూత్న వ్యూహాన్ని అనుసరిస్తున్నట్లు వెల్లడించారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాతో ఆయన మాట్లాడారు. నవంబర్ 6న విదేశాల్లో 'రామాయణ' విడుదల చేస్తున్నాం. విదేశీ మార్కెట్లలో సినిమాల విడుదల సాధారణంగా శుక్రవారం నుంచే ప్రారంభమవుతుంది. ఇండియాలో మాత్రం దీపావళి నవంబర్ 8 రోజే విడుదల చేస్తాం అని చెప్పారు. దిగ్గజ దర్శకుడు నితీశ్ తివారీ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ భారీ బ్జడెట్ దృశ్యకావ్యంలో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణాసురుడిగా యష్, హనుమంతుడిగా సన్నీ దేవోల్, లక్ష్మణుడిగా రవి దూబే నటిస్తున్నారు. ఆస్కార్ విజేతలు ఏ.ఆర్. రెహమాన్, హన్స్ జిమ్మర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఇండియాలో ధర్మ ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని పంపిణీ చేస్తుండగా, ఓవర్సీస్ హక్కులను సోనీ పిక్చర్స్ దక్కించుకుంది. సంగీత హక్కులను టీ-సిరీస్ రూ. 75 కోట్లకు సొంతం చేసుకున్నట్లు సమాచారం.



## కొరియన్ కనకరాజుతో హిట్ కొట్టిన వరుణ్ తేజ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌కు గత కొంతకాలంగా హిట్ కోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కొరియన్ కనకరాజు' వరుణ్ తేజ్‌కు భారీ ఊరటనిచ్చేలా బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహించిన ఈ హారర్ కామెడీ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితిక నాయక్ హీరోయిన్‌గా నటించింది. సత్య కీలక పాత్రలో కనిపించారు. విడుదలకు ముందు నుంచే మంచి బజ్‌ను సొంతం చేసుకుంది. తాజా సమాచారం ప్రకారం 'కొరియన్ కనకరాజు' ప్రీమియర్స్, తొలి రోజు కలిపి రూ.10.2 కోట్లకు పైగా గ్రాస్



వసూలు చేసినట్లు చిత్ర బృందం ప్రకటించింది. హారర్ కామెడీ జోనర్‌లో తెరకెక్కిన సినిమాకు ఇది మంచి ఓపెనింగ్‌గా చెప్పొచ్చు. అంతేకాదు.. వరుణ్ తేజ్ కెరీర్‌లో ఇదే బిగ్గెస్ట్ ఓపెనర్గా నిలిచినట్లు మేకర్స్ వెల్లడించారు. గతంలో వరుణ్ తేజ్‌కు అత్యధిక ఓపెనింగ్ అందించిన 'గద్దలకొండ గణెళిష్' సినిమాను 'కొరియన్ కనకరాజు' అధిగమించింది. దీంతో చాలా కాలం తర్వాత వరుణ్ తేజ్ అభిమానుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది.దేశీయ మార్కెట్‌తో పాటు ఓవర్సీస్‌లోనూ సినిమా మంచి ఆరంభాన్ని అందుకుంది. ముఖ్యంగా అమెరికాలో ఇప్పటివరకు 1.75 లక్షల డాలర్ల గ్రాస్ సాధించినట్లు సమాచారం. సినిమా థియేట్రికల్ రైట్స్‌కు అనుగుణంగా చూస్తే ఇదే ట్రెండ్‌ను కొనసాగిస్తే బ్రేక్ ఈవెన్ దిశగా వెళ్లే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. విడుదలకు ముందే అడ్వాన్స్ బుకింగ్స్‌లో కూడా 'కొరియన్ కనకరాజు' మంచి జోరు చూపించింది. బుక్‌మైషో, డిస్ట్రిక్ట్ యాప్‌లలో

# 12న ఇరుముడి ట్రైలర్ విడుదలకు సన్నాహాలు

మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఇరుముడి' ట్రైలర్‌ను ఆగస్టు 12న విడుదల చేయనున్నారు. భీమవరంలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఈ ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. 'నిన్ను కోరి', 'టక్ జగదీష్' వంటి చిత్రాలతో తనదైన గుర్తింపు తెచ్చుకున్న శివ నిర్వాణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది.ఇప్పటివరకు సినిమాకు సంబంధించి విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్, ఇతర ప్రచార చిత్రాలు ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్‌ను అందుకున్నాయి. ముఖ్యంగా కుటుంబ కథాంశానికి భక్తి అంశాలను జోడించి సినిమాను రూపొందిస్తున్నట్లు తెలుస్తుండటంతో 'ఇరుముడి'పై అంచనాలు మరింత పెరిగాయి. ట్రైలర్ విడుదల కార్యక్రమానికి చిత్ర బృందంతో పాటు అభిమానులు, సినీ ప్రేక్షకులు భారీగా హాజరయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే 'ఇరుముడి' నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై పాజిటివ్ వైబ్స్‌ను తీసుకొచ్చింది. దీంతో ట్రైలర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కుటుంబ భావోద్వేగాలు, భక్తి అంశాలతో పాటు రవితేజకు సంబంధించిన మాస్ ఎలివేషన్స్‌ను ట్రైలర్‌లో ఎలా చూపించారనేది ఆసక్తికరంగా మారింది. ట్రైలర్ కూడా ప్రేక్షకులను మెప్పిస్తే సినిమా విడుదలకు ముందే హైప్ మరింత పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా రవితేజను శివ నిర్వాణ ఏ తరహా పాత్రలో చూపించారనే విషయం ట్రైలర్ ద్వారా స్పష్టత వచ్చే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. ఈ సినిమాలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తున్నారు. రవితేజ కుమార్తె పాత్రలో బేబీ నక్షత్ర కనిపించనుంది. కుటుంబ బంధాలు, భావోద్వేగాలకు ప్రాధాన్యత ఉన్న కథలో ఈ తండ్రీకూతుళ్ల బంధం కీలకంగా




ఉండబోతున్నట్లు తెలుస్తోంది. మాస్ మహారాజా ఇమేజ్‌కు భిన్నంగా కుటుంబ భావోద్వేగాలను, భక్తి అంశాలను కలగలిపి శివ నిర్వాణ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. దీంతో 'ఇరుముడి' రవితేజ కెరీర్‌లో మరో విభిన్నమైన సినిమాగా నిలుస్తుందా అన్న ఆసక్తి నెలకొంది. కాగా 'ఇరుముడి' ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# త్రివిక్రమ్‌తో మా బంధం బలమైనది

## సూర్యదేవర నాగవంశీ వెల్లడి

ఒక బ్యానర్‌లో పనిచేసే వ్యక్తుల మధ్య మంచి అనుబంధం ఏర్పడితే.. అదే బంధం కొనసాగుతుందని, దానికి ప్రత్యేకమైన అగ్రిమెంట్లు అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నాగవంశీ.. నిర్మాతల కాంపౌండ్స్, దర్శకుడు త్రివిక్రమ్‌తో తమ కుటుంబానికి ఉన్న అనుబంధం గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో వారి కుటుంబానికి ఉన్న అనుబంధం గురించి నాగవంశీ మాట్లాడుతూ.. తన బాబాయి (చిన్నబాబు) ఇండస్ట్రీలోకి రావాలని అనుకున్న సమయంలో తొలి సినిమాను త్రివిక్రమ్ దర్శకత్వంలోనే చేయాలని కోరుకున్నారని తెలిపారు. త్రివిక్రమ్ పనితీరు, సినిమాలపై ఆయనకు ఉన్న అభిమానం కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఆ సమయంలో 'జులాయి' సినిమా ప్రారంభమైనప్పటి నుంచి త్రివిక్రమ్‌తో తమ అనుబంధం మరింత బలపడిందని నాగవంశీ పేర్కొన్నారు. 'హారిక అండ్ హాసిని క్రియేషన్స్' అనే బ్యానర్ పేరును కూడా త్రివిక్రమే సూచించారని, ఆ బ్యానర్ లోగోను సైతం ఆయనే డిజైన్ చేశారని వెల్లడించారు. 'అప్పటి నుంచి ఇప్పటివరకు త్రివిక్రమ్ బయట బ్యానర్‌లో సినిమా చేయలేదు. దీనికి ఎలాంటి అగ్రిమెంట్లు లేవు. మా మధ్య ఉన్న రిలేషన్‌షిప్ అలాంటిది. ఒక ఫ్యామిలీలా అయిపోయాం' అని నాగవంశీ చెప్పుకొచ్చారు.త్రివిక్రమ్ తమ బ్యానర్‌తోనే వరుసగా సినిమాలు చేస్తూ ప్రయాణం కొనసాగిస్తున్న నేపథ్యంలో.. తమ వైపు నుంచి కూడా ఆయనకు ఎక్స్‌క్లూజివిటీ ఇవ్వడం సహజమేనని నాగవంశీ అన్నారు. 'హారిక అండ్ హాసిని క్రియేషన్స్' బ్యానర్‌ను ప్రధానంగా త్రివిక్రమ్ సినిమాల కోసం కొనసాగిస్తున్నట్లు వివరించారు. అయితే త్రివిక్రమ్‌కు ఆ బ్యానర్‌లో వాటా ఉందనే ప్రచారంపై కూడా నాగవంశీ క్లారిటీ ఇచ్చారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్‌లో త్రివిక్రమ్‌కు ఎలాంటి షేర్ లేదని, ఆయనకు రెమ్యునరేషన్ మాత్రమే






## 1 బిలియన్ కలెక్షన్ల క్లబ్‌లో చేరిన ది ఒడిస్సీ

హాలీవుడ్ ప్రముఖ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ తెరకెక్కించిన తాజా విజువల్ వండర్ 'ది ఒడిస్సీ' బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. థియేటర్లలో విడుదలైన మూడు వారాల్లోనే ఈ ఫాంటసీ యాక్షన్ డ్రామా ప్రపంచవ్యాప్తంగా 1 బిలియన్ కలెక్షన్ల క్లబ్‌లో (దాదాపు రూ.9,500 కోట్లకు పైగా) అడుగుపెట్టింది క్రిస్టోఫర్ నోలన్ కెరీర్‌లో 1 బిలియన్ మార్కును అందుకున్న మూడో చిత్రంగా 'ది ఒడిస్సీ' నిలిచింది. అంతకుముందు ఆయన దర్శకత్వం వహించిన 'ది డార్క్ నైట్' (1.008 బిలియన్), 'ది డార్క్ నైట్ రైజెస్' (1.08 బిలియన్) ఈ ఘనత సాధించాయి. గతేడాది వచ్చిన 'ఓపెన్‌హైమర్' ఈ మార్కుకు కాస్త దూరంలో ఆగిపోయింది. కాగా, ఈ వీకెండ్ ముగిసేసరికి 'ది ఒడిస్సీ' నోలన్ కెరీర్‌లోనే అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రంగా నిలవడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఒక్క ఐమాక్స్ స్క్రీన్ల నుంచే ఏకంగా 257 మిలియన్ డాలర్ల వసూళ్లు (దాదాపు రూ.2,445 కోట్లు) రావడం విశేషం. త్వరలోనే ఐమాక్స్ చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగానూ ఇది నిలవనుంది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మార్కెట్ అయిన చైనాలో ఈ సినిమా విడుదల కావాల్సి ఉంది. చైనా వ్యాప్తంగా దాదాపు 800 ఐమాక్స్ స్క్రీన్లతో పాటు వేలాది సాధారణ స్క్రీన్లలో అత్యంత భారీ స్థాయిలో విడుదల చేయడానికి మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారు. దీంతో ఈ సినిమా మరిన్ని రికార్డులను తిరగరాయడం ఖాయంగా కనిపిస్తోంది.



Printed, Published & Owned by MOHD NAZEEM, Printed at NEW PRINT LINE GRAPHICS, H.NO 1-59, Jame Masjid, Vill : Ramannapet, Post & Mandal : Ramannapet, Dt: Yadadri Bhuvanagiri, Pin: 508113, T.S, Published from NEW PRINT LINE GRAPHICS, H.NO 1-59, Jame Masjid, Vill : Ramannapet, Post & Mandal : Ramannapet, Dt: Yadadri Bhuvanagiri, Pin: 508113, T.S., Editor: MOHD.NAZEEM,